


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 238 | కర్నూలు | శుక్రవారం, 12 జనవరి 2024 SREECHAKRA TELUGU DAILY పేజీలు 11 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# ఎన్నికల ఏడాదిలో కోడిపందాలకు భరోసా

- **పరోక్షంగా హామీ ఇస్తున్న నేతలు**
- **పోలీస్ హెచ్చరికలు బేఖాతరు**

**ఏలూరు, జనవరి11(శ్రీచక్ర) :**

ఎన్నికల సంవత్సరం కావడంతో కోడిపందాలకు జోరు పెరగనుంది. అలాగే చూసీచూడనట్లుగా ఉండాలని నేతలు కూడా చెబుతున్నారు. పందాలకు ఢోకా లేదన్న భరోసా ఇస్తున్నారు. ఇది ఎన్నికల ఏడాది. ఏమాత్రం పందేలు వద్దన్నా ఆ పార్టీపై ప్రభావం తప్పకుండా పడుతుంది. దీంతో చూసీచూడనట్లుగా పందేలాను కానిచ్చేలా నేతలు కూడా ప్రోత్సహిస్తున్నారు. ఈ ధైర్యంతో జిల్లాలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో బరుల ఏర్పాట్లలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. జిల్లాలో పందాల నిర్వహణకు ఎకరాకు ఇంతని రైతులుకు ముట్టచెబుతున్నారు. సంక్రాంతి పండుగ వస్తున్న నేపథ్యంలో బరులు ఏర్పాటులో నిర్వాహకులు మునిగిపోయారు. ఎన్నికల సంవత్సరం కావడంతో మనజోలికి ఎవరూ రారన్న ప్రచారం సాగుతోంది. లీడర్లే పరోక్షంగా భరోసా ఇస్తున్నారని సమాచారం. ఇందుకు సంబంధిత రైతులను ఒప్పించి వారికి ఎకరాకు రూ.10 వేలు నుంచి రూ.15 వేలు ఇస్తున్నారు. ఈ ఏడాది మరింత ఎక్కువైంది. పుష్కలంగా నీరుండే డెల్టాలో పందేలకు నిలయంగా మారిన ప్రాంతాల్లో కొన్ని భూముల్లో వరిసాగు చేయకుండా వదిలేస్తున్నారు. జిల్లాలో గతేడాది 500కు పైగా బరులు సిద్ధం చేశారు. ఒకప్పుడు ఉండి మండలం మహాదేవపట్నం, ఆకివీడులలో మాత్రమే బరులు ఉండేవి. నేడు బరులు లేని ప్రాంతాలు లేవంటే అతిశయోక్తి కాదు. గతేడాది సంక్రాంతికి ఖాళీ కనిపిస్తే చాలు బరి తయారు చేశారు. దాని చుట్టూ జూదాలే. కోడి పందేల మాటున రూ.కోట్లు చేతులు మారితే జూద క్రీడల్లో అందుకు మూడు రెట్లు చేతులు మారాయి. కోడి పందేలు కంటే కోతాట, గుండాట వంటి జూదాలను నిర్వహించుకునేందుకు వాటి నిర్వాహకులతో బరులు సిద్ధం చేస్తున్న వారు ఇప్పట్నుంచే బేరసారాలు మొదలు పెట్టారు. ఇప్పటికే గ్రామాలు, శివారు ప్రాంతాల్లో కోడిపందేలు కొనసాగుతున్నాయి. ఇవి సంక్రాంతికి నిర్వహించే ప్రధాన పోటీలకు సన్నాహకంగా జూదరులు వ్యాఖ్యానిస్తున్నారు. గతేడాది కొన్ని బరుల్లో పందేలను ప్రోత్సహిం చేలా ద్విచక్ర వాహనాలను బహుమతిగా ఇచ్చారు. జోడు పందేల్లో విజేతలకు, జూదాల్లో కొందరు బరుల నిర్వాహకులకు ద్విచక్రవాహనాలు అందజేసి సన్మానించారు. ఈ ఏడాది కారును బహుమతిగా ఇవ్వాలని డెల్టా ప్రాంతానికి చెందిన ప్రముఖులు నిర్ణయించారు. గత రెండుమూడేళ్లుగా సంక్రాంతికి భీమవరం పరిసర గ్రామాల్లో కోడిపందేల నిర్వహణ పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈసారి జిల్లాలో ఎక్కడా జరగకుండా అవసరమైన అన్ని చర్యలు చట్టపరంగా తీసుకుంటామని నివేదికలు ఇచ్చారు. దీంతో కోడిపందేలు, జూదాలు నిర్వహించకూడదని పోలీసు యంత్రాంగం పదేపదే హెచ్చరికలు జారీచేసింది. కోడిపందేల నిర్వాహకులు, కోడికత్తి కట్టే వ్యక్తులపై బైండోవర్ కేసులను ముందస్తుగా నమోదు చేసింది. తహశీల్దార్లు ఏ ప్రాంతంలో కోడిపందేల ఏర్పాట్లు జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. 144 సెక్షన్‌ను అమలులోకి తీసుకొచ్చారు. గత సంక్రాంతి పండుగ రోజుల్లో కోడిపందేలు, ఇతర జూదాలు విచ్చలవిడిగా జరిగాయని అందుకు కొందరు తహాశీల్దార్లను బాధ్యులను చేస్తూ ప్రభుత్వపరంగా భూ పరిపాలన కమిషనర్ ఛార్జిమెమోలు ఇచ్చారు. దీనిపై తమ తప్పిదం ఏమిలేదని ఆటలు జరగకుండా విస్తృత ప్రచారం చేశామని.. బైండోవరు కేసులు నమోదు చేశామని తహశీల్దార్లు వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన మెమోలతో తహశీల్దార్లు మదనపడుతున్నారు. ఆటలను అడ్డుకోవాల్సిన పోలీసులకు శాఖాపరంగా పదోన్నతులు లభిస్తుంటే తమకు మాత్రం సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.



# ఆంధ్రా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

- **సంక్రాంతి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు**
- **నగరాన్ని వీడుతున్న ప్రజలు**



**హైదరాబాద్, జనవరి11(శ్రీచక్ర) :**

సంక్రాంతి పండుగొచ్చిందంటే దేశంలో ఏపీ వాళ్లు ఎక్కడ ఉన్నా.. సొంతూళ్లకు పయనం అవుతారు. రెండు మూడు నెలల ముందు నుంచే ఇందుకు సన్నద్ధం అవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ సంక్రాంతి కావడంతో ఇప్పటి నుంచే అక్కడికి తరలి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఆర్టీసీ కూడా ఇదే అదనుగా ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. వివిధ ప్రాంతాలకు అనుగుణంగా లగ్జరీ బస్సులను తెలంగాణ ఆర్టీసీ అధికారులు అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కు చెందినవాళ్లు ఎక్కువగా సెటిల్ అయ్యి ఉండటంతో.. ఎక్కువగా జంట నగరాల నుంచి ఏపీకి పయనం అవుతుంటారు. ఈ పండగ సీజన్ దగ్గర పడటంతో ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క విశాఖ మీదుగా లక్షన్నర మంది ప్రయాణికులు.. తమ గ్రామాలకు వెళ్తారని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా బస్సులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వాళ్లు ఎక్కువగా హైదరాబాద్ లో సెటిల్ కావడంతో.. హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, చెన్నై నుంచి కూడా ప్రయాణికులు వస్తారని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆన్ లైన్ లో టిక్కెట్ల విక్రయం ప్రారంభమైంది. ఆర్టీసీ కాంప్లెక్సులోని ప్రత్యేక కౌంటర్లలో టిక్కెట్లు జారీ చేస్తున్నారు. విశాఖ నుంచి విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, శ్రీకాకుళం, టెక్కలి, ఇచ్ఛాపురం ప్రాంతాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. అయితే సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు ప్రయాణీకులు. సమయానికి ఆర్టీసీ బస్సులు రాక.. ప్రైవేట్ బస్సులు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న అదనపు బస్సులతో ఆదాయం కూడా పెరిగిందన్న భావనలో ఆర్టీసీ ఉంది. పండగమీద మమకారంతో పలువురు ఉద్యోగులు ఆంధ్రాప్రాంతానికి చేరుకుంటున్నారు. సొంత వాహనాలు ఉన్న వారితో దిగుతున్న వారితో ఆంధ్రా జిల్లాల్లో సందడి కనిపిస్తోంది. శని, ఆది వారాలు ఎలాగూ సెలవులు ఉంటాయి కాబట్టి మూడు రోజులు సొంతూరిలో గడపచ్చనుకున్న వారు చేరుకుంటున్నారు. పండుగ వేళల్లో జిల్లాలకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది.

# ఎపిలో ఫలించని బిజెపి ఎత్తులు

- **పార్టీని నమ్ముకున్నా లాభం లేదన్న రీతిలో నేతలు**

**అమరావతి, జనవరి11(శ్రీచక్ర) :**

ఎన్నికలకు మరెంతో కాలం లేకపోవడంతో ఎపిలో ఎలాగైనా పట్టు సాధించాలన్న యోచనలో బిజెపి ఉంది. ఇటీవల బిజెపి తన ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు, ఎక్కువ సీట్లు సాధించడం లక్ష్యంగా రాజకీయ ఎత్తులు వేస్తోది. అయితే ఇదంతా ఒక ఎత్తయితే బిజెపికి చెందిన నేతలే మెల్లగా జారుకుంటున్న తీరు పార్టీని కలవరానికి గురి చేస్తోంది. పార్టీని నమ్ముకున్నా పెద్దగా లాభపడ్డదేమీ లేదన్న భావనలో పలువురు నేతలు ఉన్నారు. ఇప్పటికే బీజేపీలో ముఖ్యమైన నాయకులు కమలం పార్టీ నుంచి తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. ఐదేళ్లు పార్టీలో ఉన్నా పెద్దగా లాభం లేదన్న భావనలో ఉన్నారు. దీంతో ఎపిలో ఎన్నికల్లో పాగా వేద్దామనుకుంటున్న బీజేపీకి కష్టాలు ఎదురవుతున్నాయి. క్రమశిక్షణగల పార్టీగా పేరున్నప్పటికీ... ఏపీలో మాత్రం బీజేపీ ఎదగడం లేదు. ఢిల్లీలో ఏపీకి పెద్దదిక్కులాంటి వెంకయ్య ఉపరాష్ట్రపతి పదవినుంచి దిగిపోవడంతో పరిస్థితుల్లో బాగా మార్పు వచ్చింది. రాయలసీమ జిల్లాలకు చెందిన నేతలు సైతం పార్టీలో అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లిపోతుండటం పార్టీ శ్రేణులనూ కలవర పెడుతోంది.




# ఎపి విభజన కారకుడు చంద్రబాబు

- **2008లోనే తెలంగాణకు అనుకూలంగా లేఖ**
- **హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న వ్యక్తి**
- **ఆర్థిక పరిస్థితి అప్పటికన్నా ఇప్పడే మెరుగు**
- **అయినా ప్రభుత్వంపై బాబు బురదజల్లే యత్నం**
- **మండిపడ్డ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

**అమరావతి, జనవరి11(శ్రీచక్ర) :**


రాష్ట్రంలో వైసీపీ మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు చంద్రబాబేనని ఫైర్ అయ్యారు. 2008లో తెలంగాణ ఏర్పాటుకు లేఖ రాశాడు చంద్రబాబు.. ఏపీకి స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ పోవటానికి చంద్రబాబు కారణం కాదా అని అన్నారు. హోదా వద్దు ప్యాకేజీ చాలు అని ఎందుకు అన్నారని నిలదీసిన ఆయన.. ప్రత్యేక ప్యాకేజీ కూడా సాధించుకోలేక పోయారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పు జనాభా ప్రకారం, ఆస్తులు లొకేషన్ బట్టి విభజన చేస్తే చంద్రబాబు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బుగ్గన మండిపడ్డారు. ఇకపోతే ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ప్రశ్నించారు. ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టీడీపీ హాయంలో రూ,2,71,797 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లలో 12 శాతం మాత్రమే అప్పులు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రెవెన్యూ ఆరు శాతం కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 16.7 శాతం రెవెన్యూ రాబడి వచ్చిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందనే ఓపీఎస్ కేంద్రం వెనక్కి వెళ్లిందని బుగ్గన తెలిపారు. కోవిడ్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇబ్బంది అయ్యిందన్నది వాస్తవం అన్నారు బుగ్గన.. కానీ, పెండింగ్ బిల్స్ 1,90 వేల కోట్లు ఉన్నాయని ఎవరు చెప్పారు మీకు? అని ప్రశ్నించారు. ఆర్బీఐ విడుదల చేసిన డాక్యుమెంట్ లో 15 ఏళ్ల డేటా ఉంటుంది.. టీడీపీ హయాంలో వార్షిక అప్పు 22 శాతం ఉంటే.. మా ప్రభుత్వంలో 12 శాతమే అన్నారు. ఆర్బీఐ, ఆర్థిక శాఖ, బ్యాంకులకు తెలియకుండా అప్పులు చేయటం సాధ్యం అవుతుందా? అని ప్రశ్నించారు. స్థూల ఉత్పత్తిపై టీడీపీ హయాంలో అప్పు 2,59,000 కోట్లు.. అంటే 7 శాతం నిష్పత్తి.. మా ప్రభుత్వంలో స్థూల ఉత్పత్తిలో 2,26,000 కోట్ల అప్పు.. నిష్పత్తిలో 5.6 శాతమే అన్నారు. మా ప్రభుత్వ హయాంలో స్థూల ఉత్పత్తి 10,84,000 కోట్లు.. టీడీపీ హయాంలో స్థూల ఉత్పత్తి 6,98,000 కోట్లు.. ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలు 2018-19లో రూ.44,86,000.. 2022-23లో పీఎఫ్ ఖాతాలు రూ.60,78,000.. మరి ఉద్యోగాలు పెరిగినట్లా కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు పేర్లు పెడుతున్నారని.. ఆయన వయసుకు ఇలా పేర్లు పెట్టడం పద్ధతిగా ఉంటుందా? అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలు చంద్రబాబు కు పేర్లు పెట్టలేరా అని ప్రశ్నించారు. మాకు సంస్కారం ఉంది కనుకే ఇటువంటి వ్యాఖ్యలు చేయటం లేదన్నారు. కర్నూలుకు చంద్రబాబు చేసిందేమీ లేదు. ప్రత్యేక హోదా వదిలేసి ప్యాకేజీకి చంద్రబాబు ఎందుకు ఒప్పుకున్నారు. టీడీపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ప్రత్యేక హోదా వదిలేశారు, ప్యాకేజీ రాబట్టలేకపోయారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారని వ్యాఖ్యలు చేశారు.



# యువత చైతన్యదీప్తిగా సాగాలి !

చాలామంది యువతలో ఆత్మస్థయిర్యం ఉండడం లేదు. ఉద్యోగం రాలేదనో..ప్రేమించిన అమ్మాయి కాదన్నదనో..చదవుకు డబ్బులు లేవనో..ఇలా ఆత్మన్యూనతతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిన్నిచిన్న కారణాలతో పెద్దదైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఈ ప్రపంచం విశాలమైనది. చిన్నచిన్న విషయాలకు కుంగిపోతే పెద్ద లక్ష్యాలను సాధించలేం. అలాంటి వారు వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన ఉదాత్తమూర్తి స్వామి వివేకానంద. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనురణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టా డుతున్న యువత మేల్కోవాలి. భారత దేశంలోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తళుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూసమాజ పునరుజ్జీవ నానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కో వాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్న కర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకో వాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు నేర్చుకున్న ఆదర్శాలే తరవాత అతడిని మహనీయుడిగా తీర్చిదిద్దాయి. సంపద సృష్టికర్తలైన శ్రామికులే ఈ దేశ ఆశాకిరణాలని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. 18, 19 శతాబ్దాల్లో స్తబ్ధమైన భారతీయ సమాజాన్ని మేల్కోల్పడానికి రాజారామ్ మోహన్‌రాయ్, కేశవచంద్రసేన్, దయానంద సరస్వతి సారథ్యంలో కొనసాగిన సంస్కరణోద్యమాన్ని వివేకానందుడు గొప్ప ముందడుగు వేయించాడు. అనేక ప్రాచీన చింతనా ధోరణు లను స్ఫూర్తిగా తీసుకొని స్పష్టమైన దృక్పథంతో కార్యాచరణతో జ్ఞాన విప్లవాన్ని వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవా త్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణ త్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్టింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. పునరుద్ధరణవాద, తిరోగమన, విచ్ఛిన్నకర శక్తుల, సామాజిక బాధ్యత లేని పెట్టుబడి దారీ శక్తుల ప్రాబల్యంతో పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకానందుని కృషిని కొనసాగించడమే మార్గం. దేశం పరాయిపాలన నుంచి విముక్తం అయ్యాక స్వార్థ రాజకీయ శక్తుల చేతుల్లో ఓడిపోతోంది. ఈ క్రమంలో యువత బాగా ఆలోచించాలి. పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకా నందుని కృషిని కొనసాగించడమే మార్గంగా ఎంచుకోవాలి. పేదవాని కష్టంతో పైకి వచ్చిన పాలకులు.. వారి బాగోగులను పట్టించుకోవడం లేదు. ఎప్పుడో వివేకానందుడు ఇలాంటి వన్నీ తన ప్రసంగాలతో ప్రపంచాన్ని ఉర్రూత లూగించారు. ఎంతో తత్వజ్ఞానం పొందిన స్వామి వివేకానంద మనలో ఉన్న జాడ్యాన్ని తొలగించి... ఉత్తేజితం చేసి ప్రేరణ కల్పించడానికి పుట్టిన ఓ మహాయుగకర్తగా భావించాలి. ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను, ఎంతో కొంత మంచి వుంటుంది. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధాలు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూడదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు. ప్రజలు విద్యకు, విజ్ఞానానికి దూరంగా మూఢవిశ్వాసాలకు ,దారుణ సాంఘిక దురాచార కబంధహస్తాల్లో నలిగి పోవడం చూడలేక చైతన్యదీప్తి రగిలించాడు.భారతీయ మూలాల నుండి నిజమైన వేదాంత దృక్పథాన్ని రూపొందించి, జాతిమత పరమైన అన్ని రకాల అధిపత్యాలను, రూపుమాపే ప్రజాస్వామిక సిద్ధాంతంగా మార్చాడు. 1893లో చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సుకు హాజరై భారతీయ తత్వసారాన్ని అద్భుత రీతిలో తెలియజేసి, ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు.

# రామకృష్ణ పరిచయంతో మారిన జీవితం





- వివేకానంద జ్ఞానోదయానికి బీజం

కోల్‌కతా, జనవరి11(శ్రీచక్ర) :

నరేంద్రుడి గొప్పతనాన్ని తెలుసుకోవడానికి రామకృష్ణులవారికి ఎంతో సమయం పట్టలేదు. కానీ నరేంద్రుడు మాత్రం ఆయనను పరీక్షించే వరకూ గురువుగా నిర్ణయించుకో కూడదని అకున్నాడు. భగవంతుని గురించి తెలుసుకోవాలంటే స్త్రీలని, ధనాన్ని, వ్యామోహాన్ని విడనాడాలని చెప్పేవాడు. నరేంద్రుడు నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి సన్యాసం వైపు మొగ్గు చూపడం ప్రారంభించాడు. అది అతని తల్లిదండ్రులకు తెలియవచ్చింది. కలకత్తా కాళికాదేవి ఆలయంలో పూజారిగా ఉన్న రామకృష్ణ పరమహంసతో పరిచయం అతని జీవితానికి మలుపుగా మారింది. ఒకసారి నరేంద్రుడు తన మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణెళిశ్వర్ వెళ్ళాడు. నరేంద్రుడు తనకు వచ్చిన సందేహాలన్నీ అనేక పండితుల ముందు వెలిబుచ్చేవాడు. వారంతా వాదనలలో ఆరితేరిన వారు. కానీ వారి వాదనలేవీ నరేంద్రుడిని సంతృప్తి పరచలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తన శిష్యులతో పాటు కూర్చుని ఉన్నారు. భగవంతుని గురించిన సంభాషణలో మునిగిపోయి ఉన్నారు. నరేంద్రుడు తన స్నేహితులతో పాటు ఒక మూలన కూర్చుని వారి సంభాషణను ఆలకించసాగాడు. ఒక్కసారిగా రామకృష్ణ పరమహంస దృష్టి నరేంద్రుడి మీదకు మళ్ళింది. ఆయన మనసులో కొద్దిపాటి కల్లోలం మొదలైంది. ఆయన సంభ్రమానికి గురయ్యారు. ఏవేవో ఆలోచనలు ఆయనను చుట్టుముట్టాయి. పాతజ్ఞాపకాలేవో ఆయనను తట్టిలేపు తున్నట్లుగా ఉంది. కొద్ది సేపు అలాగే నిశ్చలంగా ఉన్నాడు. నరేంద్రుడు ఆకర్షణీయమైన రూపం, మెరుస్తున్న కళ్ళు ఆయనను ఆశ్చర్యానికి గురిచేశాయి. నువ్వు పాడగలవా? అని నరేంద్రుడిని ప్రశ్నించాడు. అప్పుడు నరేంద్రుడు తమ మృధు మధురమైన కంఠంతో రెండు బెంగాలీ పాటలు గానం చేశాడు. ఆయన ఆ పాటలు వినగానే అదోవిధమైన తాదాత్మ్యత లోకి వెళ్ళిపోయాడు. కొద్ది సేపటి తరువాత నరేంద్రుడిని తన గదికి తీసుకు వెళ్ళాడు. చిన్నగా నరేంద్రుడి భుజం మీద తట్టి, ఆయనతో ఇలా అన్నాడు. ఇంత ఆలస్యమైందేమి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసిచూసి అలసి పోతున్నాను. నా అనుభావలన్నింటి నీ ఒక సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నాను. నీవు సామాన్యుడవు కావు. సాక్షాత్తు భువికి దిగివచ్చిన దైవ స్వరూపుడవు. నీ గురించి నేనెంతగా తపించానో తెలుసా? అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు. ఆయన ప్రవర్తన నరేంద్రుడికి వింతగా తోచింది. ఆయనకు పిచ్చేమే అనుకున్నాడు. నీవు మళ్ళీ తిరిగి ఎప్పుడు తప్పించుకుందామా అని చూస్తున్న నరేంద్రుడు అందుకు సరే అన్నాడు. ఆయన బోధన పూర్తయ్యాక మీరు భగవంతుని చూశారా? అని ప్రశ్నించాడు. అవును చూశాను నేను నిన్ను చూసిన విధంగానే, ఆయనతో మాట్లాడాను కూడా, అవసరమైతే నీకు కూడా చూపించగలను. ఇప్పటి దాకా ఎవరూ తాము భగవంతుని చూశామని చెప్పలేదు, కానీ ఈయన మాత్రం నేను భగవంతుని చూశానని చెప్తున్నాడు. ఎలా నమ్మడం?, ఇతను మతి తప్పి మాట్లాడుతుండవచ్చు. కానీ సరైన అవగాహన లేనిదే ఏ అభిప్రాయం ఏర్పరుచుకోకూడదు అని మనసులో అనుకున్నాడు నరేంద్రుడు. ఒక నెల రోజులు గడిచాయి. నరేంద్రుడు ఒక్కడే దక్షిణెళిశ్వర్ కు వెళ్ళాడు. రామకృష్ణులవారు మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నారు. నరేంద్రుని చూడగానే ఆయన చాలా సంతోషించారు. మంచం మీద కూర్చోమన్నారు. అలాగే ధ్యానంలోకి వెళ్ళి ఆయన కాలును నరేంద్రుడి ఒడిలో ఉంచారు. మరుక్షణం నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆయనకేదో అయిపోతున్నట్లుగా అనిపించసాగింది. రోజులు గడిచేకొద్దీ ఒకరి పట్ల మరొకరు ఆకర్షితులయ్యారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అలా రామకృష్ణుల వారు తన ఆధ్యాత్మిక శక్తులన్నింటినీ నరేంద్రుడికి ధారపోసాడు. అందుకే ఆయన మార్గంలోనే రామకృష్ణ మఠాలు నడుస్తున్నాయి.

# తండ్రి మరణంతో అష్టకష్టాలు

- భుజాలపై కుటుంబ భారం
- సముద్రంలా సంసారాన్ని ఈదిన వివేకానందుడు

కోల్‌కతా, జనవరి11(శ్రీచక్ర) :

బ్రిటీషు పరిపాలన లోని భారతదేశంలో ఉన్న బెంగాలు ప్రిసిడెన్సీలో ఒక ఉన్నత కుటుంబానికి చెందిన వంశంలో 1863 జనవరి 12న నరేంద్ర నాథుడు జన్మించాడు. నరేంద్రుడు ఆటలలోనూ, చదువులో కూడా ముందుండే వాడు. అతను ఏకసంథాగ్రాహి. పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు. అతని జ్ఞాపకశక్తి అమోఘమైనది. 1880 వరకు మెట్రిక్యులేషన్ పరీక్ష, ప్రవేశ

పరీక్ష ఉత్తీర్ణుడై కళాశాలలో చేరాడు. బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను కనబరిచేవాడు. వారు ఏదడిగినా సరే లేదనకుండా ఇచ్చేసేవాడు. చిన్నప్పటీ నుంచే అతనికి నిస్వార్థ గుణం, ఔదార్య గుణాలు అలవడ్డాయి. రోజు రోజుకూ అతని జ్ఞానతృష్ణ అధికంకాగా, దైవం గురించి తెలుసుకోవాలని పరమ ఆసక్తితో ఉండేవాడు. చరిత్ర,సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని కూడా ఔపోసన పట్టాడు. అలా చదువులో ముందుకెళు తున్న కొద్దీ అతని మదిలో అనుమానాలు, సందేహాలు, అస్పష్టత ఎక్కువ కాసాగినాయి. అప్పుడు అతను బియ్యే పరీక్షకు తయార వుతున్నాడు. 1884లో బియ్యే పాసయ్యాడు. అతని స్నేహితుడొకడు పార్టీ ఏర్పాటు చేశాడు. ఆ పార్టీలో నరేంద్రుడు పాట పాడుతుండగా తెలిసింది పిడుగు లాంటి వార్త. తండ్రి మరణించాడని. వెనువెంటనే ఆకుటుంబాన్ని పేదరికం ఆవరించింది. అప్పులిచ్చిన వాళ్ళు వేధించడం మొదలుపెట్టారు. కొద్దిమంది న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. నరేంద్రుడు ఉద్యోగం కోసం కాళ్ళరిగేలా తిరిగాడు. బట్టలు మాసిపోయి చిరిగిపోయాయి. రోజుకొకపూట భోజనం దొరకడం కూడా గగనమైపోతుంది. చాలా రోజులు ఆయన పస్తులుండి తల్లికి, చెల్లెళ్ళకు, తమ్ముళ్ళకు తిండి పెట్టేవాడు. వారితో తను స్నేహితులతో కలిసి తిన్నట్లు అబద్ధం చెప్పేవాడు. కొన్నిసార్లు ఆకలితో కళ్ళు తిరిగి వీధిలో పడిపోయే వాడు. ఇంత దురదృష్టం తనను వెన్నాడుతున్నా ఎన్నడూ భగవంతుని మీద విశ్వాసం కోల్పోలేదు. తరువాత నరేంద్రుడు కొద్ది రోజులపాటు విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించాడు. ఇప్పుడు కుటుంబానికి కనీసం తినడానికి తిండైనా దొరుకుతున్నది. బోధకుడిగా పనిచేస్తూనే తన న్యాయ విద్యను కొనసాగించాడు. గురువుగారి ఆరోగ్యం క్షీణించింది. ఆయనకు గొంతు క్యాన్సర్ సోకింది. నరేంద్రుడు తన ఉద్యోగం, చదువు రెండు మానేసి గురు శుశ్రూషలో మునిగిపోయాడు. అలా మూఢ నమ్మకాలన్నింటినీ విడిచి పెట్టినప్పటికీ సత్యాన్ని మాత్రం కనుగొనలేక పోయాడు. 1883లో కలకత్తా ప్రెసిడెన్సి కాలేజీ నుండి పట్టభద్ర పట్టా పుచ్చుకున్నాడు. తత్వశాస్త్రంపై ఇష్టంతో పాశ్చాత్య తత్వచింతనా పరులైన జాన్ స్టువర్ట్ మిల్, హెర్బర్ట్ స్పెన్సర్, హేగెల్ దర్శనాలను యువ వివేకానందుడు శ్రద్ధగా అధ్యయనం చేసాడు. తనలో తీవ్రమవుతున్న జ్ఞాన పిపాసకు, దైవము, మానసమాజం పై వస్తున్న అనేక సందేహాలను 'మానవ సేవే మాధవసేవ అని ప్రవచించిన రామకృష్ణ పరమహంస దగ్గర నివృత్తి చేసుకొని, ఆయన శిష్యుడిగా మారాడు. ప్రజల మధ్య జీవించి వారి కష్టసుఖాల ను తెలుసుకొని, బాధల నుంచి వారిని విముక్తి చేసేవారే చరిత్రలో నిర్మాతలుగా, తత్వవేత్తలుగా మిగిలి పోతారు. ఈ వెలుగులో 1888 నుండి 1892 వరకు వివేకానందుడు ఆసేతు హిమాచలం పర్యటించాడు. అలా తన పర్యటనలో ఎన్నో జీవిత రహస్యాలను గ్రహించాడు. వాటిని ఆచరించి బోధించాడు.

# యువతకు చోదశక్తిగా స్వామి వివేకానంద

- చికాగో ప్రసంగంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు
- స్వామితో ప్రేరణ పొందిన సిస్టర్ నివేదిత

కోల్‌కతా, జనవరి11(శ్రీచక్ర) :

బలహీనతల్ని తొలగించుకో. పౌరుషాన్ని ప్రసాదించుకో. మనిషిగా మసలుకో. లే..... లెమ్ము అంటూ యువతను జాగృతం చేసిన వేదాంతభేరి స్వామి వివేకానంద. భారతదేశాన్ని ప్రేమించడమెలాగో, ఉద్ధరించడమెలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద! దేశ ప్రజలందరికి ఆత్మవిశ్వాసం క్రియా శూరత్వం కావాలి. ఈ అవసరం నాకు స్పష్టంగా కనిపిస్తుంది అని నొక్కి చెప్పారు. భగవంతుడి పట్ల నమ్మకం లేనివాడు నాస్తికుడు అనేది ఒకప్పటి మాట. వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములోనే కాకుండా, సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగ పడుతుంది. అందుకే ఆయన చికాగో సర్వమత సమ్మేళనంలో చేసిన ప్రసంగం నేటికీ చిరస్మరణీయంగా నిలిచిపోయింది. మహోన్నతమైన ఆదర్శం ఎన్నుకుని నీ జీవితాన్ని మలుచుకోవాలని అంటాడు. భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయన ఒక్కడే తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశుపక్ష్యాదులతో సహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్చంనీచం లేకుండా తనతోనే ఉన్నట్లు భావించాలని అంటారు. సరిగ్గా గీతోపదేశంలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధనలను ఆయన తన వాక్యాల్లో సూటిగా చెప్పారు. మనిషిలో అహం తగ్గి, ఇతరులను ప్రేమించాలన్న భారతీయ ఐతిహ్యాలకు ప్రతీకగా వివేకానందుడి ఉపన్యాసాలు ప్రేరణగా నిలిచాయి. అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. ఆయన బోధనలు, అనుసరించిన మార్గాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తాయి. పిరికితనానికి మించిన మహాపాపం ఇంకోటి లేదు. ఒక దెబ్బతింటే రెట్టింపు ఆవేశంతో పది దెబ్బలు కొట్టాలి, అప్పుడే మనిషినని అనిపించుకొంటావు. పోరాడుతూ చనిపోయినా ఫర్వాలేదు. కాని పోరాటం అవసరం అంటాడు. ఆత్మవిస్వాసం లేకపోవడం అనేది క్షమించరాని నేరం. గొప్ప వ్యక్తుల జీవతాలన నిశితంగా పరిశీలిస్తే వారిని నడిపించింది ఆత్మవిశ్వసమేనని తెలుస్తుంది. ప్రేమ... డబ్బు... జ్ఞానం.. చదువు... దేనికోసమైనా తపనపడుతూ పిచ్చివాడై పోయేవాడికి అది తప్పకుండా దొరుకుతుందంటాడు. అందుకోసం మనం ఉడుంపట్టు లాంటి పట్టుదల, సంకల్పబలం, శ్రమించే తత్వం కనబర్చాలని ఉద్బోధించాడు. అతడి జీవితంపై రామకృష్ణ పరమహంస ప్రభావం ఎంతగానో ఉంది. సామాన్యుడిగా ఉన్న నరేంద్రుడు వివేకానందుడిగా మారడానికి గురువుగా రామకృష్ణ పరమహంస ఎంతగానో ప్రభావితం చేస్తాడు. జీవితంలో గురువు అవసరం ఎంతగా ఉంటుందో పరమహంస వల్ల తెలుస్తుంది. పేదవారి సేవతో భగవంతుని సేవ అనే పదాన్ని ప్రతిపాదించి అది వివేకానందుడికి బోధించడం వల్లనే ఇవాళ రామకృష్ణ ఆశ్రమాలు సేవలో తరిస్తున్నాయి. వ్యక్తిగత మోక్షం పై వ్యామోహం కూడా వదిలివేసి, ఇతరులను బంధవిముక్తులను చెయ్యడమే మనిషికి జ్ఞానోదయము అని నమ్మిన మనిషి రామకృష్ణ పరమహంస. అదే వేదవాక్కుగా జీవించి దరిద్ర నారాయణులకు సేవచేయడమే పరమౌషధమని నమ్మిన వ్యక్తి వివేకానందుడు. వేదాంత సారాన్ని ఒక్కముక్కలో రామకృష్ణుడు చేసిన బోధనలు వివేకానందుడి గతిని మార్చాయి.

# కేంద్ర పథకాల ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి





- కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి సత్య పాల్ సింగ్ బఘేల్

**కర్నూలు, జనవరి11(శ్రీచక్ర) :**

కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. తుగ్గలి మండలం పగడిరాయి కేంద్రంలో గ్రామం లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ రోజు వికసిత భారత్ సంకల్పయాత్ర అని మోడీ గారు చేపట్టినట్టుగా బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడానికి ఉత్తరప్రదేశ్ నుంచి ఇక్కడ రావడం జరిగింది.... ఇప్పటివరకు ఎప్పుడు లేనివిధంగా 55 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేసుకున్నారు. డి బి టి అంటే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ లో ఈరోజు నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి ఎంత అయితే అమౌంట్ పంపిస్తారో అది మీకు చేరుతుంది. 4.5 కోట్ల మంది ఈ యొక్క బెనిఫిట్ ని పొందారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అనేక లక్షలు ఇల్లు కట్టించారు. అందులో భాగంగా మన ఆంధ్రప్రదేశ్ కి 25 లక్షలు మంజూరు ఐనవి. మరుగుదొడ్లకు సంబంధించినటువంటి ఏవైతే నిధులు ఉన్నాయో ఈ నిధులు కేంద్ర ప్రభుత్వం పంపించినటువంటివి. దీనిలో. రేషన్ బియ్యం 5 కేజీలు బియ్యం ఇస్తున్నారు ఇది కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్నటువంటి బియ్యము . ఇప్పటికే కాదు ఇంకా రాబోయే ఐదు సంవత్సరాలు కూడా ఈ యొక్క స్కీంని ముందుకు తీసుకుపోతారు అని తెలియ చేశారు. ఉండడానికి మంచి ఇల్లు, బియ్యము , రేషన్ మరియు కరెంటు సంబంధించినటువంటి వ్యవస్థ, మంచి మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కల్పించింది .వంట చేసుకోవడానికి సిలిండర్లు దీంతోపాటుగా మనకు ఏదైనా అనారోగ్యం చెందుతే ఆయుష్మాన్ భారత్ కుటుంబానికి 5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దేశము మొత్తం మీద ఉపయోగపడే ఈ కార్డు ఉన్నట్లయితే దేశంలో ఏ రాష్ట్రంలో పోయిన గాని మీరు ఈ కార్డు చూపించినట్లైతే మీకు 5 లక్షల బీమా వర్తిస్తుంది. 12 కోట్ల మందికి కిసాన్ సమృద్ధి యోజన కింద సౌకర్యం పొందుతున్నారు. పగడిరాయి గ్రామం లో కూడా అనేకమంది రైతులు కిసాన్ సమృద్ధి యోజన కింద లాభం పొందుతున్నారు. కిసాన్ సమృద్ధి యోజన కింద అకౌంట్లో రెండు వేల రూపాయలు చొప్పున సంవత్సరం కి రూ 6000 లు మీ అందరికి పడుతుంది. మీకు అకౌంట్ ఓపెన్ చేయక ఉన్నట్లయితే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అయ్యేటటువంటి సిస్టం లేకపోయి ఉంటే ఈ యొక్క డబ్బు మీకు ఒక నగదు రూపంలో మీ చేతికి రావాలంటే ఖచ్చితంగా అవి నీతిమయము అయ్యేది అని , నాకు ఇష్టమైన పద్ధకం అంటే అది ఆయుష్మాన్ భారత్ అని చెప్పి తెలియజేస్తున్నాను. నరేంద్ర మోడీ జల్ జీవన్ మిషన్ పేరుతో చక్కటి మంచినీళ్లు గాని లేదా మంచినీళ్లు వచ్చేటటువంటి ప్రయత్నం చేశారు. స్కీములు అయిన ముద్ర లోన్లు , కిసాన్ సమృద్ధిగాని , మరుగుదొడ్లకు సంబంధించింది , జెల్ జీవన్ మిషన్ సంబంధించింది నవి కేంద్ర ప్రభుత్వం సంబంధించినవి అని గుర్తు పెట్టుకోవాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమంలో 17 రకాల పథకాలు ఉన్నాయని వాటిలో పిఎం అవాస్ యోజన, పిఎం కిసాన్, హర్ ఘర్ కి జల్, మిషన్ ఇంద్రధనుస్సు, పోషణ అభియాన్ తదితర పథకాలను అందుబాటులో తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సంతృప్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల పొందడం, అలాగే ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాల లబ్ధి పొందని లబ్ధిదారులు ఉంటే వారికి సంక్షేమ పథకాల లబ్ధి అందజేయాలని అధికారులను ఆదేశించారు.

**స్టాల్ లను సందర్శించిన కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి ఎస్ పీ సింగ్ బఘేల్**

తొలుత పిఎం ఉజ్వల్ యోజన, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ స్టాల్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు కిసాన్ క్రెడిట్ కార్డు స్టాల్, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్, ప్రధానమంత్రి భారతీయ జన్ ఉర్వరక్ పరియోజన, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన స్టాల్, సీడప్-డిఆర్డిఏ-వైకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ స్టాల్, ఆర్డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ జల్-జల్ జీవన్ మిషన్ స్టాల్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ, ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ స్టాల్, స్వామిత్వ అబాది సర్వే స్టాల్, ఆధార్ సేవా కేంద్రం, హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (పిఎం అవాస్) ప్రధాన మంత్రి అవజ్ యోజన స్టాల్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటల్ పెన్షన్ యోజన, పిఎంజెజెబివై, పిఎంఎస్బివై, జెడివై, ముద్ర, స్టాండ్ అప్ ఇండియా స్టాల్స్ ను తిలకించారు. మొదటగా ప్రధానమంత్రి ఉజ్వల్ పథకం క్రింద అర్హులైన వారికి నమోదు చేయడం జరిగిందని మంత్రికి తెలిపారు. ఐసిడిఎస్ స్టాల్ లో ఇద్దరు గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించి వారికి సారె ను అందజేశారు. పశుసంవర్ధక స్టాల్ లో ఏర్పాటు చేసిన కిసాన్ డ్రోన్ ను పరిశీలించారు. అదే విధంగా పొదుపు సంఘాల మహిళలకు వాటిలో శిక్షణను అందజేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన స్టాల్ లో ఉన్న లబ్ధిదారులతో మీకు నెలకు ఎన్ని కేజీల బియ్యం అందజేస్తున్నారు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డీవో రామలక్ష్మి, పగడి రాయి గ్రామ సర్పంచ్ సౌజన్య, బిజెపి నాయకులు నీలకంఠ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్.నాగరాజు

- జిల్లా ఎస్పీజి. కృష్ణకాంత్‌ని మర్యాదపూర్వకరంగా కలిసినఅడిషనల్ ఎస్పీ




**కర్నూలు, జనవరి11(శ్రీచక్ర) :**

జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా ఎన్. నాగరాజు బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నూతన అడిషనల్ ఎస్పీ గారు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. నాగరాజు వివరాలు స్వస్థలం తిరుపతి. 1989లో ఎస్ ఐ హెూదాలో పోలీస్ శాఖలో చేరారు. ఎస్సై గా ఎక్కువ కాలం కడప జిల్లాల లోని పలు ప్రాంతాల్లో పని చేశారు. 2000 సంవత్సరంలో సీఐగా పదోన్నతి పొందారు. సిఐగా.. కడప, ప్రకాశం జిల్లాలో పని చేశారు. 2011లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. డీఎస్పీగా... సిఐడి హైదరాబాద్, తాడి పత్రి, ఎసిబి వైయస్సార్ కడప, ప్రకాశం జిల్లా దర్శి, జమ్ముల మడుగులో పనిచేశారు.ప్రస్తుతం వైయస్సార్ కడప జిల్లా, జమ్ములమడుగులో డిఎస్పీ గా పని చేస్తూ ఇటీవల అడిషనల్ ఎస్పీ గా పదోన్నతిపై బదిలీ అయి కర్నూలు జిల్లా కు అడిషనల్ ఎస్పీగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్పీగారిని పలువురు పోలీసు అధికారులు ,డిపిఓ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

# సహస్ర గో ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

- జీవితంలో మొదటిసారి వెయ్యి గోవులకు ప్రదక్షిణ చేసినట్లు వెల్లడించిన చాగంటి



**కర్నూలు, జనవరి11(శ్రీచక్ర) :**

దేశంలోనే మొదటిసారిగా కర్నూలు నగర శివారులోని డోన్ రోడ్డులో ఉన్న తమ గాయత్రి గోశాలలో సహస్ర గో ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభించినట్లు గాయత్రి గోసేవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురువారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా నాయకుడు టి.జి భరత్‌తో పాటు ఆయన తల్లి టి.జి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. తన జీవితంలో మొదటి సారి వెయ్యి గోవులకు ఒకేసారి ప్రదక్షిణ చేసినట్లు చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన టి.జి భరత్‌తో పాటు గాయత్రి గోశాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఇక గోసేవ చేయడం ఎంతో గొప్పదన్న ఆయన.. గోసేవ చేసే వారిపై దేవతలు అనుగ్రహం చూపుతారని చెప్పారు. వారంలో ఒకసారి ప్రతి ఒక్కరూ గోసేవలో పాల్గొనాలన్నారు. గోశాలకు వచ్చిన ప్రతి ఒక్కరూ తోచినంత సహాయం చేయాలని సూచించారు. ప్రజలందరికీ ప్రవచనాలు చెప్పే అవకాశం దేవుడు తనకు ఇవ్వడం సంతోషించే విషయమన్నారు. తన ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గోశాలలో గోప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమవ్వడం తన అదృష్టంగా భావిస్తానని టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు, భారీ సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజం తెలిసింది.. న్యాయం గెలిచింది

**కర్నూలు, జనవరి 11(శ్రీచక్ర) :**




ఏపీ హైకోర్టు వారు,తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వైయస్సార్సీపి వాళ్లు బనాయించిన మూడు అక్రమ కేసులలో ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చిం ది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తరాలు జారీ చేసింది. గురువారం ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కర్నూల్ జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ ప్రాంగణంలో తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కె ఈ జగదీశ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం లో వైఎస్ఆర్సిపి పార్టీ కనుమరుగు కావడం తథ్యమని తెలిపారు. లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అది నాయకుడి ప్రవర్తన చూస్తుంటే అసలు ప్రజాస్వామ్యం మీదకానీ, చట్టాల మీదకానీ, ప్రజలమీదకానీ, ఏమాత్రం గౌరవం గాని, ప్రేమ గాని, అభిమానం కానీ, లేవని అతనికి తెలిసిందల్లా దోచుకో దాచుకో, ఇదేమని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు బనాయించడం ఇది ఎంతో కాలం కొనసాగదని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ భట్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన నిజం నిప్పులాంటిదని అందుకే ఈ మూడు కేసుల్లో చంద్రబాబుకి హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ఎందుకు నిదర్శనం అని తెలిపారు. నగర అధ్యక్షులు ఎస్ ఏ సుభాన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎన్నికల సమయంలో లీగల్ సెల్ పనిచేసే విధంగా లీగల్ సెల్ ను బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సీనియర్ న్యాయవాది హరినాథ్ చౌదరి మాట్లాడుతూ ప్రజలందరికీ మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ముందస్తు సంక్రాంతి కానుకగా ముందస్తు బెయిల్ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు నాగభూషణం నాయుడు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్వీ ప్రసాద్, నగర కార్యదర్శి శంకర్ సింగ్, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగముని, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మోహన్ బాబు, సీనియర్ న్యాయవాదులు వెంకట్రావు, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలుకు వెళ్లి పింఛన్ పంపిణీ

**పెద్దకడబూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**



మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన పింఛనుదారు లక్ష్మి కర్నూలులోని ఓ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వాలంటీర్ జె. పి. అనిత గురువారం కర్నూలుకు వెళ్లి 3వేల రూపాయలు పింఛన్ అందించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఇక్కడికే వచ్చి పింఛన్ డబ్బులు అందించడం సంతోషంగా ఉందని లక్ష్మి కుటుంబ సభ్యులు వాలంటీర్ అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

# గడప గడపలో ముస్లింలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే





**పెద్దకడబూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు ఇచ్చిన మాటను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నిలబెట్టుకొన్నారు. గురువారం స్మశాన వాటికలో నూతన బోరు వేయించి, కరెంటు మోటర్ బిగించారు. ఈ సందర్భంగా చిన్నతుంబళం గ్రామ ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ రాంపురం రెడ్డి సోదరులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఇచ్చిన మాటకు కట్టబడి కొద్ది రోజుల్లోనే హామీని నెరవేర్చినందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డికి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డికి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డికి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యల్లప్ప, విద్యాకమిటి చైర్మన్ బొడ్డన్న, రాముడు, బ్రహ్మయ్య, ముస్లిం పెద్దలు, కుమ్మరి వీరేష్, రమేష్, గంగాధర్, నరసింహాచారి, ఈరన్న, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల పేరుతో అంగన్వాడీలను వేదించడం సరికాదు

**పెద్దకడబూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**



నోటీసుల పేరుతో అంగన్వాడీలను వేధింపులకు గురి చేయడం సరికాదని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి విమర్శిం చారు. గురువారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సూపర్ వైజర్లు, వీఆర్వోలు నోటీసులు ఇవ్వడానికి వచ్చారని నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్త థెరీసమ్మ అస్వస్థతకు గురై స్పృహ కోల్పోవడంతో దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు ఆందోళనకు గురైయ్యారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సిఐటియు నాయకులు తిక్కన్న ఆధ్వర్యంలో అధికారులకు నచ్చచెప్పి అంగన్వాడీల న్యాయమైన కోరికలు నెరవేర్చేంతవరకు పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడీలకు ఏదైనా జరిగినా, ఇబ్బందులకు గురి చేసినా అధికారులపైన న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, తలారి అంజి, బొగ్గుల నరసన్న, ఎంజీ నరసన్న, హనుమంతు, దినకర్, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి స్త్రీ జగన్మాత స్వరూపమే.. చాగంటి కోటేశ్వరరావు




- అనుమతిస్తే చాగంటి కోటేశ్వరరావుకి కర్నూల్లో ఆశ్రమం కట్టిస్తాము
- ఏడాదిలో ఒక నెలరోజులు కర్నూలులో ఉండాలని విన్నవించిన టి.జి భరత్

**కర్నూలు, జనవరి 11(శ్రీచక్ర) :**

లోకంలో ప్రతి స్త్రీ జగన్మాత స్వరూపమే అని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. గురువారం నగరంలోని ఎస్ ఏ పి క్యాంపులో ఉన్న టి.జి వెంకటేష్ అవుట్ డోర్ స్టేడియంలో ప్రజా నాయకుడు టి.జి భరత్ ఆధ్వర్యంలో రెండవ రోజు జగన్మాత వైభవంపై చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం చెప్పారు. ప్రతి ఒక్కరూ అమ్మవారిని స్మరిస్తే ఎలాంటి భయాలు దరిచేరవని ఆయన పేర్కొన్నారు. లోక కల్యాణం కోసం దేవుడు ఏ రూపంలో అవతరించినా జగన్మాత ఆయన కష్ట సుఖాల్లో పాలుపంచుకునేందుకు ఆయన భార్యగా అవతారం పొందారన్నారు. పురుషుడు ఎంత గొప్ప వాడైనా భార్య లేకపోతే పుణ్యం సంపాదించుకోలేడని అన్నారు. దాంపత్యం రెండు శరీరాలుగా కనిపించినా ఇద్దరి మనసులు మాత్రం ఒక్కటే అని దాంపత్య జీవితం విశిష్టత చెప్పారు. ఇక తల్లి ఏమి ఆశించకుండా తన బిడ్డను ప్రేమిస్తుందని, బిడ్డ అభ్యున్నతిని కోరుకునే త్యాగ మూర్తి తల్లి ఒక్కటే అని మాతృత్వం గురించి వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా నాయకుడు టి.జి భరత్ మాట్లాడారు. చాగంటి కోటేశ్వరరావు అనుమతి ఇస్తే కర్నూలులో ఆయనకు ఆశ్రమం కట్టించేందుకు తాను ముందుకు వస్తానని కోరారు. ప్రతి ఏడాదిలో ఒక నెల రోజుల పాటు కర్నూలులో ఉండాలని ఆయన చాగంటి కోటేశ్వరరావు కు విన్నవించారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చారు.

# నాటుసారా స్థావరాలపై పోలీసులు దాడులు

- నలుగురిపై కేసు నమోదు



**పెద్దకడబూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని హనుమాపురం గ్రామ శివారుల్లో కొండ ప్రాంతంలో నాటుసారా తయారీ స్థావరాలపై గురువారం ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు చేశారు. ఈ దాడుల్లో మొత్తం 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రశాంతమైన జీవితం గడపాలని హితవు పలికారు. ఇందులో స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- కడప కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి



**కడప సిటీ, జనవరి 11 (శ్రీచక్ర) :**

కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో జరుగుతున్న జాప్యంపై వై.విష్ణు ప్రీతం రెడ్డి, సిటీ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాసాపేట సర్కిల్ నుండి మార్కెట్ యార్డు వరకు 26, 29 డివిజన్ల పరిధిలోని ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. వారి పర్యటనలో, కాంగ్రెస్ నాయకులు స్థానిక వ్యాపారవేత్తలతో నిమగ్నమై, సంఘం ఎదుర్కొంటున్న ఆందోళనలు మరియు సవాళ్లను అర్థం చేసుకున్నారు. గత మూడు నెలలుగా డ్రైనేజీ, రోడ్డు పనుల్లో జాప్యం వల్ల రూ.కోట్ల రూపాయల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని అక్కడ వ్యాపారస్తులు వాపోయారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, కార్మిక విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ హబీబ్, ఓబీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, ఓ బి సి జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, డివిజన్ బాధ్యులు దప్పు చంద్ర, అరుణ్, 42 వార్డు సాదిక్, ఫరీద్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్యామలాదేవి, 31వ డివిజన్ రఫీ, సిటీ జనరల్ సెక్రెటరీ లోకేశ్వరి వెంకటసుబ్బమ్మ, సులోచన, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్‌ను కలిసిన ఎమ్.అర్.పి.ఎస్ నాయకులు

- ఎస్సీలకు ప్రభుత్వం కేటాయించే భూ సమస్యలకు పరిష్కార మర్గాన్ని చూపాలి
- ఎస్సీలపై జరిగే ఆకృత్యాలకు చరమగీతం పాడాలి

**కడప సిటీ, జనవరి 11 (శ్రీచక్ర) :**



కడప జిల్లా లోని ఎస్సీ కులానికి సంబంధించి పలు సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్.సి కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ ని బుధవారం ఉదయం విజయవాడలోని స్థానిక ఎస్సీ కమిషన్ ఆఫీసులో ఆయనని కలిశారు.అందులో భాగంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి కమ్మటి నాగేంద్ర ,లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ విక్టర్ ప్రసాద్ ను కలిసిన అనంతరం జిల్లా పరిధిలోని, పెండ్లిమర్రి, వేంపల్లి, వీరపనాయనిపల్లి మండలాలలో ఎస్సీలకు ప్రభుత్వం మంజూరు చేసే భూములకు సంబంధించినటువంటి సమస్యలపై,అలాగే ఇటీవల కాలంలో జిల్లా పరిధిలోని వేంపల్లి లో ఒక ఎస్సీ యువకుడు పై జరిగిన ఘటనకు సంబంధించి, అంతేకాకుండా ఎస్సీలపై జరుగుతున్న పలు ఆకృత్యాలకు చరమగీతం పాడాలని ఆయనకి తెలియజేశారు.ఈ విషయాలపై స్పందించిన ఎస్సీ కమిషన్ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకోన్నారు. ఆయనను ఎమ్మార్పీఎస్ నాయకులైనటువంటి జిల్లా అధ్యక్షుడు ఎదురు బాబు,జిల్లా ఉపాధ్యక్షుడు వీరపు శేఖర్,జిల్లా కార్యదర్శి పాలెం భరత్,పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ కమ్మటి నాగేంద్ర,పాలెం నరసింహులు ఉన్నారు.

# అన్నదానం మహా దానం

**కడప, జనవరి 11 (శ్రీచక్ర) :**



ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేస్తే మహా దానం చేసినట్లేనని జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి అధ్యక్షులు ఎన్ఎస్ఎస్ వాలంటర్ అశోక్ తెలిపారు. గురువారం రిమ్స్ హాస్పిటల్ నందు కల్పనా పుట్టినరోజు సందర్భంగా 250 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం పుటిన రోజు అయిన 10 మందికి అన్న దానం చేయాలన్న ఆలోచన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు... దాత హరి అన్నదాన కార్యక్రమానికి సహకరించడం గర్వించదగ్గ విషయం అన్నారు. సేవా దృక్పథంతో ముందుకెళ్దాం సేవ చేద్దామనే నినాదంతో యువత ముందుకు వచ్చి తమ వతు సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సేవ చేయడం వల్ల తమ ఆత్మ సమృద్ధి చెందుతుందని, ఇలా మరెన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సమస్త సభ్యులైన సిరి చందన మరియు ప్రవళిక తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ కళావతి మాట్లాడుతూ 130కి పైగా అన్నదాన కార్యక్రమాలు, 50కు పైగా జన్మదిన మరియు ఇతరితర వేడుకలు, 650 కి పైగా రక్తదానాలు, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్ట్ ఆలంబన ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ, ర్యాలీస్, క్యాంపెయిన్స్ మొదలగు కార్యక్రమాలు సంస్థలో చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఆయేషా, లక్ష్మి కాంత్, సోహెబ్, సిసింద్రీ, దేవా తదితరులు పాల్గొన్నారు.

# 31వ రోజు సమ్మెలో భాగంగా 6 రోజు రిలే దీక్షలు



**కడప సిటీ, జనవరి 11 (శ్రీచక్ర) :**

అంగన్వాడిల రిలే దీక్షలో కూర్చున్న వారికీ పూలమాల వేసి ప్రారంభిస్తున్న సిఐటియు నగర అధ్యక్షులు పి చంద్ర రెడ్డి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, అంగన్వాడి నాయకులు బి లక్ష్మీదేవి ,మంజుల మాట్లాడుతూ చిన్నపిల్లలకు విద్యాబుద్ధి నేర్పించి, వారికి చదువు పైన అభిరుచి కలిగించే విధంగా, అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వకుండా, వారు చేస్తున్న సమ్మెపై ఎస్మా చట్టం జీవో నెంబర్ రెండు విడుదల చేసి సమ్మెను అణచివేయాలని చూడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల నాయకులతో చర్చలు జరిపి కనీస వేతనం పెంచి, గ్రాటివిటీ అమలు చేయాలని .తమ డిమాండ్లను సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. సంఘీభావంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ లక్ష్మి రాజా, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామునూర్ శ్రీనివాస్ రెడ్డి ,ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే మదిలేటి, డివైఎఫ్ఐ డిఎం ఓబులేసు ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ ,ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఎంపీ అంజలీదేవి, దీప, వినీల సిఐటియు నాయకులు పవన్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డీఓ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసిన రైతుల సమావేశం

**ప్రొద్దుటూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

రాజుపాలెం మండలంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు త్వరలో నిర్మితమయ్యే నూతన జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న రైతులతో గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వెల్లాల,దద్దనాల, అరకటవేముల, పగిడాల, కొర్రపాడు,రాజుపాలెం, వెలవలి,టంగుటూరు గ్రామాల లోని రైతులతో



ఆర్ డీ ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే సర్వే జరిపి,త్వరలో నూతనంగా నిర్మాణమయ్యే టూ లేన్ పే వుడ్ షోల్డర్ అనే జాతీయ రహదారి !కేవలం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మాత్రమే నిర్మిత మవుతుందని,ఇందులో తాముకానీ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు గానీ కేవలం భూములను సర్వే మాత్రమే నిర్వహిస్తామని,రైతులు కోల్పోతున్న భూముల రేట్లను నిర్ధారణ చేసే అధికారం తమకు లేదని తెలుపుతూ,ప్రస్తుతం వ్యవసాయ భూములకు సంబంధించి మాత్రమే తమకు ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు, ఒక్కో గ్రామ పొలానికి ఒక్కో రేటు ప్రభుత్వం కేటాయించిందని,ముఖ్యంగా అక్కడక్కడ ప్రస్తుతం ప్రొద్దుటూరు నుండి చాగలమర్రి కి వెళ్ళే రహదారికి ఇరువైపులా, జాతీయ రహదారి వెళ్ళే భూములకు ఇంకొక రేటు వుంటుందని ఆర్ డీ ఓ తెలిపారు.అందులో వెల్లాల గ్రామ పొలానికి సంభందించి ప్రస్తుత రహదారికి దూరంగా వున్న పొలానికి ఎకరాకు దాదాపు 9 లక్షలకు పైభడీ ,అలాగే ప్రస్తుత రహదారి ప్రక్కనే వున్న పొలానికి ఎకరాకు దాదాపు 23 లక్షల రూపాయల దాకా రైతులకు ఆందించడం జరుగుతుందని,అలాగే దద్దనాల గ్రామ పొలానికి సంభందించి ప్రస్తుత రోడ్డుకు పక్కనే వున్న పొలానికి ఎకరాకు దాదాపు 20 లక్షల 46 వేలు,రోడ్డుకు దూరంగా వున్న పొలానికి ఎకరాకు దాదాపు 8 లక్షల 44 వేల రూపాయలు, అలాగే అరకటవేముల గ్రామ పొలానికి సంభందించి ప్రస్తుత రోడ్డు పక్కనే వున్న పొలానికి దాదాపు ఎకరానికి 20 లక్షల 42వేలు,రోడ్డుకు దూరంగా వున్న పొలానికి ఎకరాకు దాదాపు 8 లక్షల39 వేలు, అలాగే పగిడాల గ్రామ పొలానికి సంభందించి ప్రస్తుత రోడ్డు పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 20 లక్షల 46 వేలు, రోడ్డుకు దూరంగా ఉన్న పొలానికి ఎకరానికి దాదాపు 7 లక్షల 67 వేలు, కొర్రపాడు గ్రామపోలానికి సంబంధించి ప్రస్తుత రోడ్డు పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 28 లక్షల 13 వేలు, రోడ్డుకు దూరంగా ఉన్న పొలానికి ఎగరాకు 10లక్షల23 వేలు, రాజుపాలెం గ్రామ పొలానికి సంబంధించి ప్రస్తుత రోడ్డు పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 28 లక్షల 13 వేలు,రోడ్డుకు దూరంగా ఉన్నపొలానికి ఎకరాకు 16 లక్షలకు పైగా అందిస్తారని,అలాగే వెలవలి గ్రామ పొలానికి ప్రస్తుత రోడ్డు పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 20 లక్షల 46 వేలు, రోడ్డుకు దూరంగా ఉన్న పొలానికి 10 లక్షల 23 వేలు , టంగుటూరు గ్రామ పొలానికి సంబంధించి ప్రస్తుత రోడ్డు పక్కనే ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 25 లక్షల 57 వేలు, రోడ్డుకు దూరంగా ఉన్న పొలానికి ఎకరాకు దాదాపు 10 లక్షల 23 వేలు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందిస్తుందని తెలిపారు.అలాగే తమ పొలాలలో బోర్లు,కట్టడాలు,చెట్లు తదితర వున్న రైతులకు అదనంగా ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించడం జరుగుతుందని తెలుపుతూ, ముఖ్యంగా ఏ ఒక్క రైతుకు నష్టం కలగకుండా తమ సర్వేయర్ ల ద్వారా రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూములలో కచ్చితమైన సర్వే జరిపి ప్రతి సెంట్ కు నష్ట పరిహారాన్ని అందించడం జరుగుతుందని ఇందులో ఎవరూ ఆందోళన చెందవద్దని,ఆర్ డీ ఓ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం జాతీయ రహదారి అసిస్టెంట్ ఇంజనీర్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి నుండి చాగలమర్రి వరకు మొత్తం 78 కిలో మీటర్ల పరిధిలో నూతనంగా నిర్మాణమయ్యే 440 నంబర్ గల జాతీయ రహదారి కోసం ఇప్పటికే భూములను సర్వే నిర్వహించామని,ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ జరుగుతుందని ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో మాత్రమే నిర్మాణం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఇందిరా రాణి,డిప్యూటీ తహశీల్దార్ వెంకట సాయినాథ్ రెడ్డి,ఇంఛార్జి

# అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు



● జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**రాయచోటి, జనవరి 11 (శ్రీచక్ర) :**

జిల్లాలో అర్హులైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాలులో... ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి కమిటీ అంగీకారం తెలిపిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. పాత్రికేయుల హౌస్ సైట్స్ కు సంబంధించి నిర్దేశించిన వెబ్ సైట్ లో జనవరి 6 చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకున్నవారు... ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లతోసహా దరఖాస్తును జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, రాయచోటి కార్యాలయంలో వెంటనే అందజేయాలన్నారు. ఈ సంధర్భంగా ఆయా నియోజకవర్గాల్లో సరైన స్థలం గుర్తించాలని ఆర్డీఓలను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, జిల్లా స్థాయి మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు బివి నాగిరెడ్డి, బి.సాయి ప్రతాపరెడ్డి, పి.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# టయోటా కార్లలో నాజల్ పంప్స్ చోరీ చేసే దొంగ అరెస్ట్

● రూ.20 లక్షలకు పైగా విలువైన నాజల్స్, కారు సీజ్
● వివరాలను వెల్లడించిన మదనపల్లి డి.ఎస్.పి కేశప్ప



**మదనపల్లి, జనవరి 11 (శ్రీచక్ర) :**

మదనపల్లి కేంద్రంగా టయోటా కార్లలో ఖరీదైన నాజల్ పంప్స్ దొంగలించే నిందితున్ని గురువారం ముదివేడు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి డిఎస్పి కేశప్ప మీడియాకు తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దమండెం మండలం, కలిచర్ల బండమీద వీధికి చెందిన చాంద్ బాషా కుమారుడు ఎం.హర్షద్(19) మదనపల్లి కేంద్రంగా ఖరీదైన టయోటా కార్లలో గుట్టుచప్పుడు కాకుండా నాజల్ పంప్స్ చోరీ చేసేవాడన్నారు. చోరీ చేసిన నాజల్ పంప్స్ ను కారులో కర్ణాటక కు తరలించి బెంగళూరులో విక్రయించే వాడిని చెప్పారు. ఈ నేపథ్యంలో ముదివేడు పోలీసులు కార్లలో నాజల్ పంప్స్ విప్పుకుని కారులో బెంగళూరుకు తరలిస్తుండగా హర్షద్ ను మదనపల్లి సమీపంలో అదుపులోకి తీసుకుని అతని వద్ద పట్టుబడిన రూ. 20 లక్షల విలువ చేసే నాజల్ పంప్స్, కారును సీజ్ చేసి నిందితున్ని ముదివేడు పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై మరియు సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు.

# సంక్షేమ పథకాలపై దృష్టి సారించాలి

● జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప, జనవరి 11 (శ్రీచక్ర) :**

జిల్లాలో అన్నిరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అన్ని రకాల సంక్షేమ పథకాల అమలు తీరుపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాను అన్ని అంశాలలో ముందంజలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి, వైయస్సార్ క్లినిక్ లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దృష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పంచాయతీరాజ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, ఐ సీడీఎస్, హౌసింగ్,ఎస్ ఎస్ ఏ పీవో శ్రీలక్ష్మి, కృష్ణయ్య, అంబవరం ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం





**కడప, జనవరి 11 (శ్రీచక్ర) :**

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రత, సంక్షేమం కోసం.. సఫాయి కర్మచారీ జాతీయ కమీషన్ నిరంతరం పాటుపడు తోందని సఫాయి కరంచారీ కమిషన్ సభ్యులు డా.పి.పి.వవ పేర్కొన్నారు. గువారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. జిల్లాలోని సఫాయి కరంచారీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు.. సంబందిత జిల్లా అధికారులతో.. సఫాయి కరంచారీ వ్యవస్థ జాతీయ కమీషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశానికి.. సఫాయి కరంచారీ జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి.వవ తో పాటు.. కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఫాయి కరంచారీ వ్యవస్థ జాతీయ కమీషనర్ సభ్యులు డా.పి.పి.వవ మాట్లాడుతూ.. ఈ రోజు సమాజం ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా ఉందంటే.. సఫాయి కరంచారీ వ్యవస్థలోని పారిశుధ్య కార్మికుల శ్రమ ఫలితమే అన్నారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉంటేనే.. నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. ప్రత్యేకించి కోవిడ్ విఘత్కర సమయంలో పారిశుధ్య కార్మికులు సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వచ్ఛ భారత్ మిషన్" సఫలీకృతంలో.. పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. సఫాయి కరంచారీ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేసి.. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో "నేషనల్ సఫాయి కరంచారీ ఫైనాన్స్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్" ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల ఆర్థికాభివృద్ధి కోసం రుణాలు కూడా అందించడం జరుగుతోందన్నారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం.. కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్" పథకం ద్వారా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, "ఆవాస్ యోజన" ద్వారా హౌసింగ్ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పనిచేసే పారిశుధ్య కార్మికులందరికీ ఈఎస్ఐ, ఈపీఎఫ్ ఖాతాలు నమోదు చేయించాలని, సఫాయి కరంచారీ కార్మికుల కుటుంబాలన్నింటికి హెల్త్ కార్డులను అందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ.. సఫాయి కరంచారీ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే.. తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ప్రతి నెలా రెండవ సోమవారం సఫాయి కార్మికుల సమస్యలను విన్నవించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని కూడా అన్ని మున్సిపాలిటీల పరిధిలో అమలు చేయడం జరుగుతోందన్నారు. పారిశుధ్య కార్మికులకు విధులు నిర్వహించే కార్యాలయాల్లో టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్య సదుపాయాలు అందడం లేదని, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లు.సురక్షితంగా ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్మికులకు జీతాలు క్రెడిట్ అయ్యే బ్యాంకుల నుండి లోన్లు ఇప్పించాలని, మృతుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆదివారం సెలవు దినాలు అమలు చేయాలని, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ సఫాయి కార్మికులకే అప్పగించాలని గౌరవ సభ్యులను పలువురు పారిశుధ్య కార్మికులు కోరారు. పారిశుధ్య కార్మికులు, యూనియన్ నాయకులు తెలిపిన సమస్యలన్నింటినీ స్వీకరించిన కర్మచారీ జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి.వవ.. వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానికంగా పరిష్కరించదగిన సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి, కడప నగర కమీషనర్ లకు రెఫర్ చేశారు. రాష్ట్ర స్థాయిలో పరష్కరించాల్సిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, ఎస్సి, బిసి కార్పొరేషన్ల ఈడిలు డా. హెచ్. వెంకట సుబ్బయ్య, జయసింహ, ఎస్.ఎస్.ఏ. పివో డా. ప్రభాకర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, సంబందిత శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల కమీషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సఫాయి కరంచారీ యూనియన్ నాయకులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను తన పాలనలో నిజం చేస్తున్న సీఎం జగన్

● ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

అంబేద్కర్ ఆలోచనలు ఆవిష్కరించిన ఘనుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రాచమల్లు వారి రాజన్న భోజన కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణను ప్రజలంతా పెద్ద పండుగ భావిస్తున్నారని ఇది ఒక బృహత్తర కార్యక్రమం వైసీపీ హయాంలో పునాది పట్టడం అదృష్టం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాచమల్ల వారి రాజన్న భోజనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను పరిశీలించి మనకు రాజ్యాంగాన్ని అందించారని ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకొని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 20 ఎకరాలలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహ రెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద, ఆర్పీసిఏ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, వైసీపీ ఎస్సీ కమ్యూనిటీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# రుషి కొండ ప్యాలెస్ ఖర్చు తోనే రాయలసీమ నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ఉండవచ్చు




**ప్రొద్దుటూరు, జనవరి 11(శ్రీచక్ర):** రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19 తేదీన కడప జిల్లా కమాలపురం నియోజకవర్గం పరిధిలో రా.. కదలి రా ...కార్యక్రమం జరగనున్నదన్నారు.రాష్ట్ర, జిల్లా అభివృద్ధి, సంక్షేమం, కుంబకోణాలు, అక్రమాలు గురించి బాబు మాట్లాడుతున్నారని ఆయన వివరించారు. బాబు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వైసీపీ పాలనను చూస్తుంటే రాతి యుగాన్ని తలపిస్తోం దన్నారు.ఇంతవరకు జగన్ ప్రభుత్వ ఆస్తులను, ఆదాయానికి తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని విమర్శించారు. బాబు పై కేసులు పెట్టిన వైసీపీ ప్రభుత్వం అభి వృద్ధి కార్యక్రమాలపై ఎందుకు దృష్టి సారించలేక పోయిందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అసలు మొదలు పెట్టలేదు, దానిపై కేసు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. రా కదలి రా కార్యక్రమానికి టిడిపి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు అందరూ పాల్గొననున్నారని ఆయన వివరించారు.ప్రత్యేక హోదా పై చిత్తశుద్ధి లేని వైసీపీ ప్రభుత్వం అంగన్వాడి లు చేస్తున్న ధర్నాలు, నిరసనలతో సగం చేసినా మనకు ప్రత్యేక హోదా వచ్చేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బయ్య, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు

# కోడిపందాలు, జూదం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- నరసాపురం ఆర్డీవో యం అచ్యుత అంబరీష్



**భీమవరం, జనవరి 11 (శ్రీచక్ర) :**

పండుగల పేరు చెప్పి సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలు కోడిపందాలు, జూదం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో యం అచ్యుత అంబరీష్ హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో పోలీసు, పంచాయతీ , మున్సిపల్, రెవిన్యూ శాఖ, తదితర శాఖల అధికారులతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎవరైనా డివిజన్ స్థాయిలో కోడి పందాలు, గుంటాట, క్లబ్బులు పేకాట, కోతాట, లోన బయట ఆటలు, మరియు చట్ట వ్యతిరేక అక్రమ మద్యం అమ్మకాలు వంటి ఆ సాంఘిక కార్యకలాపాలను నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. సాంప్రదాయాలు పేరుతో యువకులు జూదం మద్యమునకు బానిసలై తమ భవిష్యత్తులను పాడు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కోడి పందాలు జూదములు నిర్వహించే భూములను ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గ్రామాలలో కోడిపందాలు నిర్వహించే స్థలాలు ( బరి) తయారు వారిపై నిఘా పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆర్డీవో యం అచ్యుత అంబరీష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి శ్రీనివాస యాదవ్, మున్సిపల్ కమిషనర్లు డా. కె వెంకటేశ్వరరావు, బిఆర్ యస్ శేషాద్రి, తహశీల్దారు సయ్యద్ మౌలాలీ ఫాజిల్, సంభందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం డిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు



**భీమవరం, జనవరి 11 (శ్రీచక్ర) :**

భీమవరం 1980' రీ యూనియన్ ఆధ్వర్యంలో భీమవరం డిఎన్ఆర్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఫస్ట్ మ్యాచ్ డిఎన్ఆర్ లెవెన్స్ వర్సెస్ బీసీసీ లెవెల్స్ మధ్య జరిగింది. బీసీసీ 11 జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకున్నారు. డిఎన్ఆర్ లెవన్స్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్ లో 126 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయారు. అనంతరం బీసీసీ లెవన్స్ 19.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 127 చేసి విజయం సాధించారు బీసీసీ 11 జట్టు తరఫున గ్రంధి బాబులు 56 పరుగులు చేయగా అయ్యప్ప మూడు వికెట్లు తీయడమే కాకుండా చివరి 3 బంతుల్లో నాలుగు పరుగులు అవసరం కాగా ఫోర్ కొట్టి జట్టు విజయంలో కీలకపాత్ర వహించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు.

# రైల్వేల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలి

- రైల్వే ఉద్యోగ, కార్మికులకు నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి
- సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

**భీమవరం, జనవరి 11 (శ్రీచక్ర) :**




రైల్వే ఉద్యోగ, కార్మికులకు నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, రైల్వేల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ భీమవరం బ్రాంచి ఆధ్వర్యంలో భీమవరం రైల్వే జంక్షన్ వద్ద అపరిష్కృత డిమాండ్లు నెరవేర్చాలని గురువారం నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని కోనాల సందర్శించి వారి ఉద్యమానికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ రైల్వేలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రైల్వేల్లో ఖాళీగా వున్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్థులను అదానీ, అంబానీలకు మోడీ దారాదత్తం చేస్తున్నాడని కోనాల విమర్శించారు. నవరత్నాలను నాటి ప్రధాని నెహ్రూ ఆధునిక దేవాలయాలతో పోల్చి ఎంతో గౌరవించారని, నేడు మోడీ నవరత్నాలను ప్రయివేటుకు దారాదత్తం చేస్తూ ప్రజా ధనాన్ని కార్పోరేట్లకు కొల్లగొడ్తున్నాడని దుయ్యబట్టారు. రైల్వే ఉద్యోగల పట్ల కేంద్రం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాల్ని విడనాడాలని, రైల్వే ఉద్యోగుల ఉపాధి, ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోనాల డిమాండ్ చేశారు. రైల్వే ఉద్యోగులు చేస్తున్న న్యాయపోరాటానికి సిపిఐ, ఎఐటియుసి అండగా నిలుస్తుందని వారి తరపున ఉద్యమాలు చేపడ్తామని కోనాల హెచ్చరించారు. రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ చేపట్టిన దీక్షకు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాంప్రసాద్ సంఘీభావం తెలిపారు. దీక్షల్లో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ బ్రాంచి కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.వివేకన్ బాబు, సహాయ కార్యదర్శి కె.సూర్యనారాయణ, కోశాధికారి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, శేఖర్, సురేష్ రాజు,నాగవెంకటరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను నిబెట్టుకోవాలి : డాక్టర్ చప్పిడి

**కరప, జనవరి 11 (శ్రీచక్ర) :**



మనపూర్వికుల ద్వారా అవర్చుకున్న సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు గురువారం కాకినాడ నరసన్న నగర్ నందు గల మానవీయ వృద్ధుల ఆశ్రమం నందు అలయన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన సతీష్ కుమార్, కుమారిల కుమార్తె ప్రజ్వల జన్మదినం సందర్భంగా వృద్ధులకు చీరలు ఫ్రూట్స్ స్నాక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్. చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిథిగా క్లబ్స్ వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ చిన్నారి ప్రజ్వల తన తల్లితండ్రులు అలాగే స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని తన దగ్గర ఉన్న పాకెట్ మనీ తో ఏదైనా సేవా కార్యక్రమం చేస్తానని తల్లిదండ్రులకు చెప్పడం జరిగిందని దానికి వారు ఎంతో ఆనందించి తన జన్మదిన సందర్భంగా ఈరోజు ఇక్కడ వృద్ధులకు చిన్నారి ప్రజ్వల, నిహారికల చేతులమీదుగా వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం అనేది చాలా గొప్ప విషయమని తల్లితండ్రులు చిన్నారులకు చిన్నప్పటినుంచి సంప్రదాయాల పట్ల ఆచారాల పట్ల సరైన అవగాహన కల్పిస్తూ పెద్దల యందు భక్తి భావంతో గౌరవభావంతో మెలిగేలా తీర్చిదిద్దడం వల్ల ఇటువంటి చిన్నారులు భవిష్యత్తులో సమాజానికి ఎంతో ఉపయోగపడతారని అన్నారు. అలాగే వృద్ధాశ్రమంలోని గల వృద్ధులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెద్దల యందు తల్లిదండ్రుల పట్ల గౌరవంతో మెలగాలని వృద్ధాప్యంలో తల్లితండ్రులను ఇటువంటి ఆశ్రమాల్లో చేర్చకుండా మన దగ్గరే ఉంచుకుని వారిని ప్రేమగా చూసుకున్నప్పుడే మన పిల్లలకు మానవ బంధాల పట్ల అవగాహన ఏర్పడి మనకి వృద్ధాప్యం వచ్చినప్పుడు వారు కూడా మనల్ని ప్రేమగా చూసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పిఆర్ఓ అలై బాలాత్రిపుర సుందరి, క్లబ్ కోశాధికారి అలా ఈ కొత్త మెహర్ శ్రీరాములు, అలై వనుం ఉపేంద్రనాథ్, అలై దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గంలో వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు





**భీమవరం, జనవరి 11 (శ్రీచక్ర) :**

గ్రామాల అభివృద్ధిపై అధికారులు సార్వ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. వివిధ దశలలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయండి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. నరసాపురం పురపాలక సంఘం పరిధిలో పలు వార్డుల్లో జరుగుచున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు గురువారం పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న రోడ్లు డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులు పురోగతిపై అధికారులతో మాట్లాడారు. వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతంగా చేయాలని పనుల్లో ఎటువంటి న్యాన్యత లోపాలు ఉండకూడదని ఆయన అన్నారు. శానిటేషన్ పై అధికారులు పూర్తి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వివిధ పనులకు నిధులు మంజూరై టెండర్లు పూర్తయినవి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆయన అన్నారు. 8,వ వార్డు పీచు పాలెం స్మశాన వాటిక పనులు ఓవర్ హెడ్ అండ్ పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం చైర్ పర్సన్ చాంబర్ లో నరసాపురం పట్టణం పురపాలక సంఘం పరిధిలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు,డి ఈ ఆర్ రమేష్ బాబు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ సేతు వంతెన నిర్మాణంలో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి గొట్టుముక్కల వి. ఆర్.రాజు



**భీమవరం, జనవరి 11 (శ్రీచక్ర) :**

దేశంలోనే ప్రతిష్టాకరమైన ముంబైలో అతి పొడవైన సముద్రం పై నిర్మించిన 22 కిలోమీటర్ల అటల్ సేతు వంతెన నిర్మాణంలో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి గొట్టు ముక్కల వి ఆర్ రాజు నిర్మాణంలో పాలుపంచుకున్నారని కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వపు హెడ్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఈ నెల 12వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల చేతుల మీదగా దానిని ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే నిర్మాణ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనలో పేరెన్నికగన్న సంస్థ" ఏ ఈ కం." సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న విఆర్ రాజు అయిన పర్యవేక్షణలోని సంస్థ అటల్ సేతు బ్రిడ్జి నిర్మాణంలో పాలుపంచుకుందని ఈ మేరకు వి ఆర్ రాజు తన కళాశాల అధ్యాపకులకు సమాచారం అందించి ఆనందాన్ని పంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది తమ కళాశాలకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. ఇప్పటికే తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు ప్రతిష్టాకరమైన పోలవరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ మిషన్ భగీరథ ప్రాజెక్టుల్లో ప్రధాన భూమికలు పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం గర్వించే నిర్మాణాల్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు భాగస్వామ్యం కావటం తమ కళాశాలకు అందుతున్న అరుదైన గౌరవంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విఆర్ రాజుకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజులు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టు ఇలాకాలో యువహెూ వాలీబాల్ టోర్నమెంట్

- గ్రామాల అభివృద్ధికి పోలీసు శాఖ తోడ్పాటు
- ఉద్యోగ అవకాశాల్లో ఆదివాసీలకు సహాయ సహకారాలు అందిస్తాం



**చింతూరు, జనవరి11(శ్రీచక్ర) :**

మావోయిస్టు ఇలాకాలో పోలీస్ శాఖ యువహెూ వాలీబాల్ టోర్నమెంట్ ను గురువారం నిర్వహించడం జరిగింది. ఓ ఎస్ డి మహేశ్వర్ రెడ్డి,ఏఎస్పీ రాహుల్ మీనా లు అల్లిగూడెం గ్రామంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించడం జరిగింది. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో 40 జట్లు పాల్గొన్నాయి. విజేతగా అల్లిగూడెం జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో నారకొండ జట్టు నిలిచింది. వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన అల్లిగూడెం జట్టుకు 15000 రూపాయలు ప్రైజ్ మనీ,ద్వితీయ స్థానంలో నిలిచిన నారకొండ జట్టుకు పదివేల రూపాయలు బహుమతిగా అందించడం జరిగింది. అలాగే ఆరు మహిళ జట్లు పాల్గొనగా విజేతగా అల్లిగూడెం జట్టు నిలవగా, రన్నర్ గా సూరకుంట జట్టు నిలిచింది. ఆంధ్ర,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఆదివాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓ ఎస్ డి మహేశ్వర్ రెడ్డి,ఏఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ పోలీస్ శాఖ మారుమూల గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఏడుగురాళ్లపల్లి,మల్లంపేట, దొంగల జగ్గారం,అల్లిగూడెం, పేగా గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్తు లేని గ్రామాలను గుర్తించి మొదటి దశలో ఆరు గ్రామాలకు విద్యుత్తు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే అల్లిగూడెం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో ఆదివాసీలకు తమకు తోచిన మేర సహాయ సహకారాలు అందిస్తామని ఓ ఎస్ డి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ అధికారులు దృష్టికి తీసుకుని వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలకు ఓ ఎస్ డి మహేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. సిఆర్పిఎఫ్ కమాండెంట్ సురేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# పోలేరమ్మ జాతరలో పాల్గొని పూజలు నిర్వహించిన కావలి : మాజీ ఎమ్మెల్యే వంటేరు దంపతులు

**జలదంకి, జనవరి 11 (శ్రీచక్ర) :**

కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణక్రాక గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తల్లి జాతరలో వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి వారి ధర్మపత్ని ఇందిరమ్మ లు పాల్గొని పోలేరమ్మని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వంటేరు దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ ఉదయగిరి, కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రతి కుటుంబానికి అభివృద్ధి జరగాలని, పాడిపంటలు శస్యశ్యామలంగా ఉండి రైతులంతా ఆనందంగా గడపాలని కోరుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వంటేరు రావడంతో ఆలయానికి వచ్చిన భక్తులంతా ఆప్యాయంగా పలకరించారు. పోలేరమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి పోలేరమ్మ తల్లి దీవెనలు పొందిన కావలి మాజీ శాసనసభ్యులు డా: వంటేరు వేణుగోపాల్ రెడ్డి గారు ఇందిరమ్మ దంపతులుని గ్రామ ఆచార పెద కాపులు దేవరపల్లి రమణారెడ్డి, వేలమూరి శ్రీనివాస రెడ్డి తదితరులు సాదరంగా ఆహ్వానించి పూలమాలలు వేసి శాలువలు కప్పి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు జరిపించి వంటేరు దంపతులకు తీర్థ ప్రసాదములు అందించడం జరిగింది.



## ఎస్ఈబి ఆఫీస్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు ఎస్ ఈ బి అధికారూలపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పుల్లయ్య అనే వ్యక్తి తన తల్లి కర్మకాండ కార్యక్రమం ఉండటంతో కొంతమంది బంధువులు కలిసి ప్రభుత్వ మద్యం షాపు వద్దకు వెళ్లి 30 క్వార్టర్ మద్యం సీసాలను కొనుగోలు చేసి మద్యం షాపు బయటకు రాగానే పుల్లయ్య ను ఎస్ ఈ బి అధికారులు పట్టుకొని కేసు నమోదు చేశారని ఎమ్మెల్యే రాచమల్లు ఎస్ ఈ బి కార్యాలయం కు వెళ్లి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్ సి పి ఈ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరకు టేబుల్ రెడ్డి, 40 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ రావుల కోళ్ళు నాగేంద్ర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు నడవాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

టిడిపి గెలిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మైదుకూరురోడ్డులోని వస్త్రభారతి, న్యువస్త్రభారతి క్లాత్ మార్కెట్ నందు వాణిజ్య సముదాయాల నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ప్రచారం చేసి వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎంపిపి గురివిరెడ్డి తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, క్లాత్ మార్కెట్ అసోషియేషన్ వారు చీమల రాఘవేంద్ర రెడ్డి, ఈశ్వరరెడ్డి, నక్కలదిన్నె దానియేలు, మైనార్టీ నాయకులు గఫార్, అబ్దుల్ రసూల్, సొద్దలదిన్నె దస్తగిరి, మదార్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు




**ఒంగోలు, జనవరి 11 (శ్రీచక్ర) :**

ఈరోజు ఒంగోలులోని సుందరయ్య భవనంలో అంగన్వాడి వర్కర్స్ సమ్మెపై ఎస్మా చట్టం, ప్రయోగానికి నిరసనగా వారి ఉద్యమానికి మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం వామపక్ష పార్టీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమాజవాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు పాల్గొని, మాట్లాడుతూ అంగన్వాడీలు రోడ్డు మీదకు వచ్చి 31 రోజుల నుంచి ధర్నా చేస్తున్న ప్రభుత్వం వారి యొక్క ఆర్తనాగాలు వినకుండా వారి మీద ఇలాంటి దుశ్చర్యలు చేయటం సభబు కాదు ,అదేవిధంగా తెలంగాణ కంటే 1000 రూపాయలు పెంచామని, గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదని తెలియజేసినారు. అంగన్వాడీలు చేపట్టేటటువంటి ఎలాంటి కార్యక్రమాల కైనా తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ అధ్యక్షులు కార్తిక్ రాజు మూల్లాయం సింగ్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ తదితర పార్టీలు పాల్గొనడం జరిగింది.

## మంత్రిగారు స్పందించారు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

**ఒంగోలు, జనవరి 11 (శ్రీచక్ర) :**



ఈరోజు ఒంగోలులో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ ఆదిమూల సురేష్ గారికి బి డి సి సమస్యల గురించి వేతనం పెంచాలని ,బహుజన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వంగేపురపు కార్తీక్ రాజు తెలియజేయడం జరిగింది .స్పందించిన మంత్రి దీనిమీద తక్షణమే ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి మీ యొక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తానని తెలియజేసినారు.

## జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కాకర్ల సురేష్

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**





వింజమూరు మండలం జనార్ధనపురం గ్రామంలో జేపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా బత్తిన వారి పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడా పోటీల ద్వారా మానసికంగా శారీరకంగా ఉల్లాసంతో పాటు దృఢత్వాన్ని పొందుతారని అన్నారు. ఆటల పోటీలలో ప్రతిభను కనపరిచిన వారికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూతనివ్వడంతో పాటు క్రీడాకారులకు అండగా ఉండడం ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి స్వగ్రామాలకు వచ్చే వారితో పల్లె ప్రాంతాలు కళకళలాడతాయని తెలిపారు. శాంతియుతంగా స్నేహ వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాకలి కొండ జనార్ధనపురం గ్రామస్తులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో స్వతంత్ర అభ్యర్థే జననేత కానున్నారా?

- స్వతంత్ర అభ్యర్థులకు విజయాన్ని సొంతం చేసే అదే సాంప్రదాయం పునరావృత కానుందా!
- స్థానిక జననేతకే రామచంద్రపురం ఓటరు మొగ్గు.

**రామచంద్రపురం, జనవరి 11 (శ్రీచక్ర) :**



రామచంద్రపురం నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థే జననేత కానున్నారా అంటే కావచ్చేమోనని పలువురు రాజకీయ పార్టీలు నేతలు అంటున్నారు. దీనికి నిదర్శనం నియోజవర్గానికి స్వతంత్ర అభ్యర్థికి గతంలో ఇక్కడ ప్రజలు విజయాన్ని చేకూర్చారు.ఇదే తరహాలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి పలువురు ప్రముఖులు సిద్దంగా ఉన్నారు. ఈకోవలో ప్రముఖంగా కాపు సామాజిక వర్గానికి చెందిన రామచంద్రపురం పట్టణ నివాసి యర్రంశెట్టి రామరాజు కాపు సిద్దంగా ఉన్నారు. ఇప్పటికే ఈయన పలు ప్రజోపకార కార్యక్రమాల్లో నిత్యం పాలు పంచుకుంటూ చాపకింద నీరులా నియోజకవర్గమంతా తిరుగుతూ ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో బిజీగా ఉన్నారు.నియోజక వర్గంలో స్నేహితులు, సన్నిహితులు ఎంతో మంది ఉన్నారని వారంతా ఎన్నికల్లో తనకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఇప్పటికే ఆయన పలుమార్లు తెలిపారు.అలాగే రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాల్లో కలపడానికి కృషి చేస్తానని, అందుకోసం హై కోర్టు లో పిల్ కూడా వేశానని,అక్రమ మట్టి తవ్వకాలపైన, ఇసుక ర్యాంపులుపైన పలుమార్లు పోరాటాం చేసినట్లు ,అన్యా క్రాంతమైన దేవాలయ భూముల విషయంలో కూడా పోరాటాలు చేయడంవంటి అనేక ప్రజా సమస్యలపై నియోజకవర్గంలో పోరాటాలు చేస్తూ రామరాజు నియోజకవర్గ ప్రజల ఆదరణకు దగ్గరౌతూ స్వతంత్ర అభ్యర్థిగా తనని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని ముందుకు వెళుతున్న సంగతి తెలిసిందే.వివాదరహితుడుగా అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉన్న వ్యక్తిగా,రైతు సమస్యలపై సైతం పోరాటాలు చేసిన చరిత్ర గల రామరాజు కాపు రాజకీయ అనుభవఉన్న వ్యక్తిగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలు అందరికీ అందుబాటులో ఉంటానని ఇప్పటికే పలుమార్లు ఆయన నియోజకవర్గ ప్రజలకు తెలియజేసారు. అలాగే రామచంద్రపురం ఓటర్లు చైతన్యం కలిగి ఉన్నారని, ఎమ్మెల్యేగా అధికారం దక్కించుకునేది ఎప్పుడూ వారు లేక వీరేనా అని ఆలోచన చేసే స్థాయికి వారు ఎదిగారని అందుకే స్థానికంగా సరికొత్త నాయకత్వానికి వారంతా మద్దతు పలుకుతామని భరోసా ఇస్తున్నట్లు రామచంద్రపురానికి స్వతంత్ర అభ్యర్థులను గెలిపించుకున్న చరిత్ర ఉందన్న ఆయన మాటలు నిజం కానున్నాయా? ప్రజలు చైతన్యంతో రాజకీయ పార్టీలు అందించే తాయలాలకు లొంగకుండా స్థానికుడైన తనకు మద్దతు పలికితే విజయం తనదేనని రామరాజు కాపు తన మాటల్లో పలుమార్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గత చరిత్ర నుంచి ఇంతవరకు చూస్తే రామచంద్రపురంలో స్వతంత్ర ఎమ్మెల్యేలుగా నందివాడ సత్యనారాయణరావు, నున్న వీర్రాజు, పిల్లి అప్పారావు, శ్రీ రాజా కాకర్లపూడి రామచంద్ర రాజు, తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ మొత్తం ఆరుగురు గెలుపొందారని స్వతంత్ర అభ్యర్థుల గెలుపు సెంటిమెంట్ తనకు కలిసి వస్తే వచ్చే ఎన్నికలలో తప్పక విజయం సాధిస్తానని ఆయన ఇదివరకే ధీమా వ్యక్తం చేశారు.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేరు ఖరారు కావడంతో ఇక ప్రదాన ఉమ్మడి టీడీపీ, జనసేన అభ్యర్థి విషయంలో ఇంకా కొలిక్కి రాకపోవడంతో నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇక్కడ ఉమ్మడి అభ్యర్థి స్థానికేతర నేత ఐతే ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదనేచెప్పాలి. దీంతో స్వతంత్ర అభ్యర్థి రామరాజు కాపు స్థానిక మంత్రంతో ప్రజలను ఆకట్టుకునే పనిలో బిజీగబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా ఈసారి రామచంద్రపురం ఓటరు తీర్పు మాత్రం నేతల ఆలోచనలకు బిన్నంగా ఉంటాదనే వాదన మాత్రం నియోజకవర్గంలో పలుపార్టీలకు చెందిన సీనియర్ నేతలు సైతం తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## డిఈఓ పూల్ పండిట్ల ఉన్నతీకరణపై ఉన్నతాధికారులను కలిసిన వినతి పత్రం అందజేస్తున్న అంకాల్ కొండయ్య



**ప్రొద్దుటూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

డిఈఓ పూల్ లో మిగిలిపోయిన పండిట్‌లకు పదోన్నతులు కల్పించాలని రెయిన్ ట్రీ పార్క్ లో గురువారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిని, ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి ని, విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ లను కలిసిన స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్-ఏపి రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య వినతిపత్రం అందజేశారు. 2019 లో 10224 పోస్టులు ఉన్నతీకరణ చేసి జగన్ మోహన్ రెడ్డి పండి ట్ల జీవితాల్లో వెలుగులు నింపారని అందులో 1000 మంది మిగిలిన వారికి న్యాయం చేయాలని కోరగా సర్ స్పందిస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియచేసారు.

# జిల్లా కలెక్టరేట్‌లోని డా. బి.ఆర్ అంబేద్కర్ సామాజిక సమతా సంకల్ప ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించిన జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే ఆదిమూలం





- **డా. బి.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని అమలు చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం**

**తిరుపతి, జనవరి 11 (శ్రీచక్ర) :**

సామాజిక సమతా సంకల్ప స్ఫూర్తిగా జిల్లా కలెక్టరేట్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఛాయా చిత్ర ప్రదర్శనను గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి గారు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే ఆదిమూలం లతో కలిసి తిలకించారు. అంతకు మునుపు వారు డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంఎల్సి సిపాయి సుబ్రహ్మణ్యం మరియు ఎమ్మెల్యే ఆదిమూలం వారితో కలిసి మాట్లాడుతూ ఈ నెల జనవరి 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో దాదాపు రూ. 403 కోట్లతో సుమారు 18.18 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాలను జిల్లాలో ఈ నెల జనవరి 4 నుండి 19 వరకు వివిధ కార్యక్రమాల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకుని తదనుగుణంగా జిల్లాలో చేపడుతున్నామని తెలిపారు. ఈ విగ్రహం విజయవాడ నడి బొడ్డున ఏర్పాటు చేయడంతో ఇది విజయవాడకే కాదు మన యావత్ ఆం.ప్ర రాష్ట్రానికి తలమానికంగా (ఐకాన్ గా) ఉంటుందని తెలిపారు. సమత అంటే కులాలు, మతాలకు అతీతంగా అన్నింటిని సమంగా ఒకే విధంగా చూడాలనే అంబేద్కర్ భావజాలాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అమలుపరుస్తోంది అనేది విద్య వైద్యం రాజకీయ తదితర రంగాలలో ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేస్తున్న తీరును ప్రజలకు తెలియచెప్పే కొరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. సచివాలయ స్థాయిలో కూడా వివిధ రకాల వక్తలతో గ్రామస్తులందరికీ వివరించి సమతా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి సచివాలయం నుండి నలుగురు నుండి ఐదు మందిని ఈ నెల జనవరి 19వ తారీకున డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బస్సు ఏర్పాటుతో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు అంబేద్కర్ భావజాలాన్ని ప్రజలకు తెలియజేసి మన రాష్ట్ర ప్రభుత్వం తదనుగుణంగా అంబేద్కర్ భావజాలంతో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించేలా కార్యక్రమాల రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో అంబేద్కర్ గారి స్ఫూర్తి దాయక ఛాయా చిత్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై కలెక్టర్, ఎంఎల్సి, ఎమ్మెల్యే, డిఆర్ఓ, తదితర అధికారులు, ప్రజలు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, పీడి, డిఆర్డిఏ జ్యోతి తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలు రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలో రైతులే లక్ష్యంగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లోని విద్యుత్ మోటార్లు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు సోలార్ ప్యానల్ రోజుకు ఒక పంచాయతీలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. నెల రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ పోలీసుల నుండి స్పందన కరువైంది. బాధితులు ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసులు నమోదు చేస్తున్నామని అని చెబుతున్నారు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి మినుము పొగాకు శెనగ జొన్న వివిధ రకాల పైర్లు సాగులో ఉండగా విద్యుత్ ఉపకరణాల దొంగతనాల బెడద రైతులను వెంటాడుతుంది అందులో భాగంగానే నాలుగు రోజుల క్రితం ఇరిగేషన్ కార్యాలయం బుధవారం రాత్రి వ్యవసాయ శాఖ కార్యాలయం లో దొంగతనాలు జరగడం పరిపాటిగా మారింది ప్రభుత్వ కార్యాలయాలలో దొంగలు పడితే విలువైన రికార్డులు పోతాయనే భయం అధికారుల్లో నెలకొంది. సీరియల్ దొంగతనాలపై ఇప్పటికైనా పోలీసులు సమగ్రమైన విచారణ జరిపి తమకు అండగా నిలవాలని రైతులు అధికారులు కోరుకుంటున్నారు.

## ముడుమాల రాకతో ఉదయగిరి బిజెపిలో నూతన ఉత్సాహం

- **ఉదయగిరి బిజెపి బరిలో**




**ఉదయగిరి, జనవరి 11 (శ్రీచక్ర) :**

యువకుడు విద్యా ప్రదాత సమాజ సేవకుడు రాజకీయ అనుభవశాలైన ముడమాల రమేష్ రెడ్డి బిజెపిలోకి రాజకీయ ప్రవేశం చేయడంతో ఉదయగిరి బిజెపిలో నూతన ఉత్సాహం వచ్చినట్లయింది. ఆయన తన స్వగ్రామమైన సీతారాంపురం కావలి జవహర్ భారతి కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలనే కోరికతో ఎంఎంఆర్ ట్రస్టులు ఏర్పాటు చేసి వివిధ రకాలైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొన్నారు. అయన తన ట్రస్టు ద్వారా ఉచితంగా ట్యూషన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందజేస్తున్నారు. సీతారాంపురం ఉదయగిరి గంగిరెడ్డిపల్లి జలదంకి మండలం జమ్మలపాలెం గట్టుపల్లి వేముల వేములపాడు గ్రామాలలో కొండాపురం మండలంలో గరిమినపెంట గ్రామాలలో ట్యూషన్లను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యార్థులకు విద్యను చెప్పిస్తున్నారు. అంతేకాకుండా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు గ్రూపుల్లో కానిస్టేబుల్స్ మరియు ఆర్మీకి సంబంధించి ఉచితంగా శిక్షణను అందించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రమేష్ రెడ్డి యువతకు ఆదర్శప్రాయుడయ్యాడు. అంతేకాకుండా ఆయన చదువుతున్న సమయంలో స్నేహ బృందం అలాగే బంధు వర్గం ఎక్కువగా ఉంది. అలాగే 20 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా రాజకీయాలలోకి ప్రవేశించడం శుభ పరిణామం. మండల యువత కన్వీనర్ గా ఉదయగిరి నియోజకవర్గ కమిటీ సభ్యునిగా వైసీపీలో పదవులు నిర్వహించిన అనుభవం ఉన్న వ్యక్తిగా ఆయన తనదైన శైలిలో రాజకీయాన్ని నిర్వహించగల శక్తి కలిగి ఉన్నాడని పలువురు చర్చించుకుంటున్నారు. వైసీపీలో గాని టిడిపిలో గాని ఆయనకు ఎక్కువ మంది అనుచర వర్గం ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఐదు భాషల్లో ప్రావీణ్యత సాధించిన గొప్ప వ్యక్తి రమేష్ రెడ్డి. తెలుగు తమిళం హిందీ కన్నడ ఇంగ్లీష్ భాషలో గట్టి ప్రావీణ్యాన్ని సంపాదించాడు. ఇతరులను ఆకట్టుకోగల శక్తి మోటివేషన్ చేయగల నైపుణ్యం కలిగిన వ్యక్తి దైవ కార్యాల పట్ల ఎంతోమందికి సహాయం చేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇలాంటి వ్యక్తి భారతీయ జనతా పార్టీలోకి రావడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహాన్ని అంతరించుకున్నట్లయింది. త్వరలో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కొత్త ఊపులు అందుకొని విజయం వైపు దూసుకుపోగలదని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. అదే విధంగా వైఎస్ఆర్సిపి పార్టీలో 3000 ఓటర్లను ఇతర రాష్ట్రాల నుంచి దగ్గరుండి ఓటు వేయించాను 2024లో ఉదయగిరి బిజెపి పార్టీ టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తానని ఇప్పటికే వైఎస్ఆర్సిపి తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ రెడ్డి గురించి మాట్లాడుకుంటున్నారని ఉదయగిరి బిజెపి పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో సూచనలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే జవహర్ రెడ్డి



**తిరుపతి, జనవరి 11 (శ్రీచక్ర) :**

గురువారం మధ్యాహ్నం విజయవాడ ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో ఎన్నికలు, ఆరోగ్య, వైద్యం మరియు కుటుంబం సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, పిఆర్ ఆర్ డి, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, మహిళా శిశు సంక్షేమశాఖ, ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మరియు అసైన్డ్ భూములు, హౌసింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి. తిరుపతి జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు శ్రీనివాసరావు, భవానీ శంకర్, జిల్లా వైద్యా అరోగ్య శాఖాది కారి శ్రీహరి, జిల్లా పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ నారాయణ, జిల్లా హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎడి సర్వేర్ జయరాజ్, పి డి ఐసీ డి ఎస్ జయలక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శివ కుమార్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ తేజస్విని, కలెక్టరేట్ సూపర్డెంట్ భారతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రాష్ట్ర సరిహద్దులో ఎన్నికల చెక్‌పోస్ట్‌లో తనిఖీలు

**తడ ప్రతినిధి, జనవరి 11 (శ్రీచక్ర) :**



బస్సులో తరలిస్తున్న పాండిచ్చేరి మద్యం పట్టివేత మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టుపడింది బాపట్లకు చెందిన జొూపూడి బెబేశ్వర్ రావు అనే వ్యక్తి ఇక పై సరిహద్దు చెక్ పోస్ట్ లో నిరంతర తనిఖీలు ఉంటాయి. మొత్తం 114 ఫుల్ బాట్టిల్స్,10 క్వాటర్ బాటల్స్ స్వాధీనం విలేకర్ల సమావేశంలో డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి వెల్లడి.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- **మాజీ ఎంపీ చింతా మోహన్**

**వరదయ్యపాలెం, జనవరి 11 (శ్రీచక్ర) :**





మండలకేంద్రంలో తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్,తన అనుచరులతో కలసి ప్రజలను కలసి కరపత్రాలు పంపిణీ చేసి, మీడియా సమావేశం నిర్వహించారు. ధరలు,పన్నులు, నిరుద్యోగాన్ని తగ్గించగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొూదా ఇవ్వగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,అంగన్వాడీలు,మున్సిపల్ కార్మికులు,సమ్మెలపై హామి,సర్పంచులకు నిధులు లేవు- విధులు నిధులు యధాతదం, ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పాత పింఛన్ విధానం కాంగ్రెస్ తోనే సాధ్యం, రైతులకు రుణమాఫీ,గిట్టుబాటు ధర కాంగ్రెస్తోనే సాధ్యం,నిరుద్యోగం బాగా పెరిగింది-ప్రతి ఒక్కరికి నిరుద్యోగ భృతి,దుగ్గరాజ పట్టణం, మన్నవరం,శ్రీకాళహస్తి, నడికుడి ప్రాజెక్టులు పూర్తి కాంగ్రెస్ తోనే,ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ విద్యార్థులు అందరికీ స్కాలర్షిప్పులు,ఫైనాన్స్ కార్పొరేషన్లు, ప్రతి నిరుపేద మహిళలకు రెండు బెడ్ రూముల ఇండ్లు,అప్పులు మాఫీ,తెలంగాణ కర్ణాటకలో ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,సిలిండర్ 500 రూపాయలకు,నిరుద్యోగ భృతి, నిరుపేదలకు 10 కిలోల ఉచిత బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,పింఛన్ల పెంపు, రైతు రుణమాఫీ గ్యారెంటీ. అందుకే అందరం చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ను ఆంధ్రాలో, కేంద్రంలోని గెలిపిద్దాం అంటూ ముంద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచారు.సత్యవేడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అని ప్రశ్నించగా పని చేసే వారికి తగిన గుర్తింపు కాంగ్రెస్ లో ఉంటుందని,అభ్యర్థి ని అధిష్టానం నిర్ణయిస్తుందని తిరుపతి మాజీ ఎంపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చింతా మోహన్ అన్నారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కర్ణాటక తెలంగాణ సలహాలు ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు. ఉపాధి కల్పన కోసం శ్రీ సిటీని ఏర్పాటు చేసిన దానిలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం ఉందని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో సూచనలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే జవహర్ రెడ్డి

**తిరుపతి, జనవరి 11 (శ్రీచక్ర) :**

గురువారం మధ్యాహ్నం విజయవాడ ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో ఎన్నికలు, ఆరోగ్య, వైద్యం మరియు కుటుంబం సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, పిఆర్ ఆర్ డి, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, మహిళా శిశు సంక్షేమశాఖ, ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మరియు అసైన్డ్ భూములు, హౌసింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి. తిరుపతి జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు శ్రీనివాసరావు, భవానీ శంకర్, జిల్లా వైద్యా అరోగ్య శాఖాది కారి శ్రీహరి, జిల్లా పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ నారాయణ, జిల్లా హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎడి సర్వేర్ జయరాజ్, పి డి ఐసీ డి ఎస్ జయలక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శివ కుమార్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ తేజస్విని, కలెక్టరేట్ సూపర్డెంట్ భారతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వృధాగా నీరు గిరిజన ఇళ్ళలోకి నీళ్ళు

**బాలాయపల్లి, జనవరి 11 (శ్రీచక్ర) :**

తరాలు మారిన ఏకాలు మారినా గిరిజలు బ్రతు కులు మారే పరిస్థితి కానరాని సంఘటన మండల పరిషత్ కార్యాలయంకు కోడికూత అంత దూరం లో దూరంలో ఉన్న గిరిజన కాలనీ ఇళ్లల్లోకి వృధా గా పోతున్న పంచాయతీ నీరు వస్తున్న అధికారు లు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధికారుల దృష్టికి తీసుకు పోయిన పట్టించుకోలేదని గిరిజన తెలిపారు. వృధాగా పోతున్న నీరు మురిగి ఇళ్లల్లోకి రావడంతో దుర్గంధమైన వాసన వస్తుంది ఇక విపరీతమైన దోమలతో చీకటి పడితుందంటే భయమేస్తుందని వాపోతున్నారు. పంచాయతీ నీళ్లు వృధాగా తమ గిరిజన వాడవైపు వదలడంతో ఆ నీరంతా నిల్వ నిలబడి మురిగడంతో ఇళ్ళలో భోజనం చేయ లేని పరిస్థితి తమకు నెలకుని ఉందని తెలుపు తున్నారు.ఇంటిలోకి పోవాలంటే మురుగు నీరు తోక్కడంతో కాళ్ళు దుర్గదమైప వాసన వస్తుంది వెంటనే దురదులు వస్తున్నాయి. కమ్యూనిటీ అధికారులు స్పందించి వెంటనే వృధాగా పోతున్న నీరును అరికట్టాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని గిరిజనులు చెబుతున్నారు.



## పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి



**బాలాయపల్లి, జనవరి 11 (శ్రీచక్ర) :**

మంచు వల్ల పాడి పశువులు అంటు వ్యాధులు వచ్చే ప్రమాధం ఉందని బాలాయపల్లి పశువై ధ్యాధికారి వెటర్నరి డా.సుధీర్ పేర్కోన్నారు. గూరువారం మండలంలోని జయంపు గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్,పశుసంవర్ధక శాఖ ఆద్వ ర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 190 గొర్రెలు, మేకలకు,42 గేదెల కు,35 దూడలుకు నట్టల నివారణ మందులు పంపిణి చేశారు.ఇక గొర్రలు కు నోటి పుండ్లు,నీలి నాలుక, జనరల్ పరిక్షలు నిర్వహించారు.ఇక గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించారు.అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ ఉచితంగా మందులు పం పిణి చేసినారు.ఇక పాడి రైతులకు పశువుల ఆరోగ్యం పైన తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ సమాచార సేవలు పంటలు, పశు వులకు సంబందించిన సూచనలు సలహాలు, వాతావరణ వివరములు టోల్ ఫ్రీ నెం. 18004 198800 ఫోన్ చేసి మీరు సమాచారం పొందవ చ్చున్నారు.ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ సపోర్టర్ వెంకటరమణ,ఏహెచ్ఏ వెంగళ రావు , రైతులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు ప్రారంభం



**సూళ్లురుపేట ప్రతినిధి, జనవరి 11 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలు ఆంధ్ర రాష్ట్ర మొత్తం నిర్వహిస్తున్నది ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే అందులో భాగంగానే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగిన క్రీడలు నేతలతో కబాడీ ఆడి అందరి దృష్టిని ఆకట్టు కున్న ఎమ్మెల్యే సంజీవయ్య దేశంలో ఎక్కడా లేని కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర ఆరోగ్య దృఢత్వం ,క్రీడలను ప్రోత్సహించడానికి ఈ ఆడుదాం ఆంధ్ర ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో ఆటలు పాల్గొన్న ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్లపూడిలో కోడిపందాలపై దాడులు

- కోటలో చాకచక్యంగా దాడులు నిర్వహిస్తున్న కోట ఎస్సై పి.నాగబాబు

**కోట, జనవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కర్లపూడి గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తుండగా కోట ఎస్సై పి నాగబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి చాకచక్యంగా దాడులు జరిపి ముగ్గురు వ్యక్తులను, రెండు కోళ్లు 3100 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.అనంతరం కోట ఎస్సై పి నాగబాబు మాట్లాడుతూ అక్రమంగా మద్యం,కోడి పందాలు, తదితర అక్రమ వాటిల్లో అవినీతికి పాల్పడితే చట్టవేత్త కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట ఎస్సై పి.నాగబాబు వెంట పోలీసు సిబ్బంది సురేంద్ర, కోటేశ్వరరావు,మోహన్ లు ఉన్నారు.

## గూడూరు నీ పరిశుభ్రంగా ఉంచుతా స్వచ్ఛ ఆంధ్ర చైర్పర్సన్ పొనక దేవసేన



**గూడూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

సంక్రాంతి పండుగల నేపద్యంలో గూడూరులో పేరుకు పోయిన చెత్తా చెదారాలను మరో రెండు రోజుల్లో తరలించి పరిశుభ్ర గూడూరుకు తీర్చిదిద్దాలని పారిశుద్ధ్య కార్యదర్శులు,కార్మికులకు స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సూచించారు.పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించారు.దీంతో గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆమె దగ్గరుండి పర్యవేక్షించారు.సిబ్బందికి సూచనలిచ్చారు ప్రభుత్వం చర్చలు ఫలప్రదం కావడంతో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించారు.ఈ నేపద్యంలో గురువారం నుండి కార్మికులు విధులకు హాజరయ్యారు.దీంతో స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ గురువారం వేకువజామునే పురపాలక కార్యాలయానికి చేరుకున్నారు పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమయ్యారు.పారిశుద్ధ్య మెరుగుకు తగిన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.సిబ్బంది తక్కువగా ఉన్నప్పుడే పట్టణం పరిశుభ్రంగా ఉండేదని గుర్తు చేశారు.సిబ్బంది ఎక్కువ మంది ఉన్నా..కార్యదర్శులు ద్రుష్టి సారించకపోవడంతోనే ఈ పరిస్దితి వచ్చిందని ఆమె వారికి సూచించారు.అనంతరం బనిగి సాహెబ్ పేట, సాధుపేట తదితర ప్రాంతాల్లో కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి దేవసేనమ్మ పర్యటించారు. పారిశుద్ధ్య పనులను వారు దగ్గరుండి పర్యవేక్షించారు ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ కార్మికుల సమ్మె కారణంగా గూడూరు అపరిశుభ్రంగా తయారైందన్నారు.కార్మికులు సమ్మె విరమించారని,సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని రెండు రోజుల్లో చెత్తా చెదారాలు తొలగించాలని ఆదేశించామని పేర్కొన్నారు.పరిశుభ్ర గూడూరుకు ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పారిశుద్ధ్య కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్టీఎంలకు సూచనలు అందజేస్తున్న మండల విద్యాశాఖాధికారులు

- మండల విద్యాశాఖ అధికారిణి శైలజ

**కోట, జనవరి 11 (శ్రీచక్ర) :**

మండల పరిధిలోని సిఆర్ఎమ్‌టీ లకు స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 మస్తానయ్య లు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మండల పరిధిలోని సిఆర్ఎంటి (క్లస్టర్ మొబైల్ టీచర్)లకు పలు విషయాలపైఅవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ 1 శైలజ మాట్లాడుతూ సి ఆర్ ఎం టి లకు డిసెంబర్ 16 నుండి 19 వరకు పెన్డౌన్ ఉండడం జరిగిందని, అదే విధంగా 20 నుండి పదో తేదీ వరకు సమ్మెలో కొనసాగించారు అని తెలిపారు.ఎస్ ఎస్ ఏ లు సిఆర్ఎంటి లు విధులకు హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 శైలజ,ఎంఈఓ 2 ధారా.మస్తానయ్య క్లస్టర్ మొబైల్ టీచర్లు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులను కలిసి పార్టీ సిద్ధాంతాలు తెలియజేసి సభ్యత్వ నమోదులు

- ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్



**తిరుపతి, జనవరి 11 (శ్రీచక్ర) :**

సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర 15వ రోజు తిరుపతి నగరంలోని 14వ వార్డులో గల బైరేగ పట్టేడ మెయిన్ రోడ్ ,ఎం.జీ.ఎం స్కూల్ రోడ్ వంటి ప్రాంతాల్లో గల చిరు వ్యాపారులను ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ పాల్గొని చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరిస్తూ పార్టీ సిద్ధాంతాలను తెలియపరచి కరపత్రాలను పంచుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులకు ఆమ్ ఆద్మీ పార్టీ చేయూతనిస్తుందన్నారు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ,పంజాబ్ రాష్ట్రాల్లో చేస్తున్న అభివృద్ధి చేస్తూ ఆదర్శ పాలన చేస్తున్నారు అదే తరహాలో ఆంధ్ర రాష్ట్రం లో కూడా చేయుటకు తిరుపతి నగరంలోని ప్రజల%శీ%దరు జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో చీపురు గుర్తుకు ఓటు వేసి విద్యావంతులను చట్టసభలకు పంపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి నీలా విజయభాస్కర్, అహ్మద్ ,అంజి ,మనోజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని సవాలు వివరిస్తున్న టీడీపీ





**గూడూరు, జనవరి 11 (శ్రీచక్ర) :**

ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను,అక్రమాలను రా కదలిరా... బహిరంగ సభల ద్వారా మా నాయకుడు ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు - మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ పార్టీ కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ఎత్తి చూపుతున్నారు ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ రాకదలిరా బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొని తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నారు. వెల్లువెత్తిన జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుని పోతుంది. మా నాయకుని సభలకు వచ్చే జనంను ప్రభుత్వం కు వణుకు పుడుతుంది రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంఖా మోగించడం ఖాయం. రాబోయేది తెలుగుదేశం - జనసేనా ప్రభుత్వమే. వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం.ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారు రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కటి కూడా రాలేదు. ముందుగా ఉన్న పరిశ్రమలు వైసీపీ నాయకులు అవినీతికి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి.ఈ పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. ఇసుక, గ్రానైట్ ల మైనింగ్, క్వార్ట్జ్ల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేశారు. అధికారంలోకి రాక ముందు ప్రచారంలో ఎన్నో హామీలు ఇచ్చి స్థానికంగా ఒక్క హమిను కూడా నెరవేర్చలేదు.గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏమి లేదుమన భూముల రికార్డులు తారుమారు చేసి వాటిని అమ్ముకునేందుకు వైకాపా ప్రభుత్వ కుట్ర చేస్తుంది. భూహక్కు చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయి. వాటిని కూడా ఈ అవినీతి ముఖ్యమంత్రి తాకట్టు పెట్టి రుణాలు తెస్తాడు ఇవన్ని ప్రజలు చూస్తున్నారు రేపు జరగబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,సాంస్కృతిక విబాగం ప్రధాన కార్యదర్శి ఈశంశెట్టి నటశేఖర్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు యమ్ డి అబ్దుల్ రహీం, షణ్ముగం,యువత వేముల సునీల్,చందు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు 15 వేల రూపాయలు విరాళం

- యూటీఎఫ్ యూనియన్ నాయకులు అందజేత

**కోట, జనవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని గత కొన్ని రోజుల నుండి వాటా వాకాడు చితమూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగస్తులు నిరసన వ్యక్తం చేయడం తెలిసింది. ఈ నేపథ్యంలో గురువారం కోట మండలంలోని స్థానిక కోట అంగన్వాడి ప్రాజెక్టు కేంద్రం వద్ద కోట వాసాడు చిత్తమూరు మండలాల యుటిఎఫ్ యూనియన్ నాయకులు 15 వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు జనార్ధన్,కోట యూనియన్ అధ్యక్షులు మనోహర్,భాస్కర్ రావు లు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి అంగన్వాడీ ఉద్యోగస్తులు నానారకాల ఇబ్బందులు పడుతూ నిరసన వ్యక్తం చేస్తుంటే కనీసం ప్రభుత్వము స్పందించకుండా బెదిరింపులకు గురి చేయడం బాధాకరంగా ఉందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు డిమాండ్లకు న్యాయం చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల యుటిఎఫ్ యూనియన్ నాయకులు,అంగన్వాడీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# క్లస్టర్ మొబైల్ టీచర్లకు పదివేల రూపాయలు విరాళం

- కోట యుటిఎఫ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో అందజేత

**కోట, జనవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలంలో సి ఆర్ ఎమ్ టి (ఎస్ ఎస్ ఏ,క్లస్టర్ మొబైల్ టీచర్లు) కు కోట యు టి ఎఫ్ యూనియన్ నాయకులు పదివేల రూపాయలను స్థానిక ఎంఈఓ 1,2 లు శైలజ మస్తానయ్య ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో గురువారం విరాళంగా అందజేయడం జరిగింది.అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి క్లస్టర్ మొబైల్ టీచర్లు సమ్మెలో పాల్గొని గురువారం నుండి విధులకు హాజరవడంతో వారికి విరాళంగా 10 వేల రూపాయలు అందజేశామని యూటీఎఫ్ కోట మండల అధ్యక్షులు మనోహర్ భాస్కర రావులు తెలిపారు.

# గూడూరు పట్టణంలో విజయవంతంగా జరిగిన హిందూ-ముస్లిం సమైక్యతా సమావేశం





**గూడూరు రూరల్, జనవరి 11 (శ్రీచక్ర) :**

ఈరోజు ఉదయం గూడూరు పట్టణంలోని డాక్టర్ సి ఆర్ రెడ్డి పెన్షనర్ల భవనంలో జైభారత్ నాయకుల ఆధ్వర్యంలో హిందూ-ముస్లిం సమైక్యతా దినాలలో భాగంగా సమావేశం పట్టణ స్థాయి సమావేశం జరిగింది వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ లోకనాథ్ మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యత యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. భారత దేశంలో మత సామరస్యాన్ని కాపాడుకునేందుకు జైహో చేస్తున్న నిరుపమాన కృషిని వివరించారు. ఎన్నికైన గూడూరు పట్టణ స్థాయి జైహో నాయకత్వం జైహో గూడూరు పట్టణ అధ్యక్షులుగా చిలకల వీరయ్య, గౌరవాధ్యక్షులుగా నాశిన భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అన్వర్ బాషా, బల్లవోలు మహేష్, ప్రధాన కార్యదర్శిగా చాంద్ బాషా, కార్యదర్శిగా గడ్డం నాగమణి ఎన్నికయ్యారు. జాతీయోద్యమ స్ఫూర్తితో వివిధ మతాలకు చెందిన ప్రతినిధులతో మొదలై గాంధీజీ శాంతి ప్రతిజ్ఞతో ముగిసిన ఈ సమావేశంలో జైభారత్ ఎస్సీ పోరాటవేదిక రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి నాగరాజు, జైహో రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి మహేష్, ఖదిజ్ఞాసి రాబర్ట్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు కోటలో మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ పర్యటన

**కోట, జనవరి 11 (శ్రీచక్ర) :**

కోట మండలంలో 12 వ తేది శుక్రవారం ఉదయం 8 గంటలు నుండి కోట,వాకాడు,మల్లాం,సూళ్లూరుపేట,కురుగొండ,చెంబేడు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంటా.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాలకు చింతా మోహన్ మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంటా. శ్రీనివాసులు రెడ్డి,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు.

# మూడో జాబితా విడుదలైంది

- 21మందితో 6 ఎంపీ,15 అసెంబ్లీ స్థానాలు
- 38 స్థానాల్లో ఇంఛార్జిల మార్పులు

**తిరుపతి, జనవరి 11 (శ్రీచక్ర) :**

వైసీపీ ఇంఛార్జిల మార్పులు చేర్పులకు సంబంధించి మూడో జాబితా విడుదలైంది. 21మంది తో(6 ఎంపీ స్థానాలు, 15 అసెంబ్లీ స్థానాలు) థర్డ్ లిస్ట్ ప్రకటించింది వైసీపీ హైకమాండ్. ఇప్పటివ రకు 38 స్థానాల్లో ఇంఛార్జిల మార్పులు చేశారు జగన్. మొదటి విడతలో 11 స్థానాల్లో మార్పులు చేర్పులతో జాబితా రిలీజ్ చేశారు. రెండో విడతలో 27 స్థానాల్లో మార్పులు చేశారు జగన్. అయితే మొదటి జాబితాలో ఎక్కడా కూడా ఎంపీ స్థానా లు ప్రకటించ లేదు. రెండో జాబితాలో మాత్రం మూడు ఎంపీ స్థానాల్లో మార్పులు చేశారు.

**పార్లమెంట్ స్థానాలకు ఇన్ ఛార్జిలు..**

అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానాలకు ఇంఛార్జిలను ప్రకటించారు. మొదటి రెండు లిస్టు లతో పోలిస్తే మూడో జాబితాకు సంబంధించి సీఎం జగన్ సుదీర్ఘ కసరత్తు చేశారు. వివాదా స్పదమైన నియోజకవర్గాలు ఉండటంతో ఎక్కువ సమయం తీసుకున్నారని తెలుస్తోంది.

**పార్లమెంటు ఇంఛార్జీలు ..**

తిరుపతి.. కోనేటి ఆదిమూలం.కర్నూల్.గుమ్మ నూరు జయ రాం.ఏలూరు. కరుమూరి సునీల్ కుమార్. శ్రీకాకుళం.. పేరాడ తిలక్.విశాఖ.. బొత్స ఝాన్సీ.అసెంబ్లీ ఇంఛార్జిలు.ఇచ్ఛాపురం.పిరియా విజయ.టెక్కలి.దువ్వాడ శ్రీనివాస్.చింతలపూడి. విజయ రాజు.రాయదుర్గం.. మెట్టు గోవింద రెడ్డి. దర్శి.. భూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి.పూతలపట్టు. సునీల్ కుమార్.చిత్తూరు.. విజయానంద రెడ్డి. మదనపల్లి.నిస్సర అహ్మద్.రాజంపేట.అకేపాటి అమర్నాథ్ రెడ్డి.ఆలూరు. విరూపాక్ష. కోడు మూరు.. డాక్టర్ సతీష్.గూడూరు.మేరుగ మురళి సత్యవేడు.గురుమూర్తి.



# నీళ్లు తక్కువగా తాగడం వల్ల ఇంత ప్రమాదమా..?



మనలో చాలామంది తాగే నీళ్ల విషయంలో భిన్నాభిప్రాయాలను కలిగి ఉంటారు. కొంతమంది ఎక్కువగా నీళ్లు తాగితే మంచిదని చెబితే మరి కొందరు మరీ ఎక్కువగా నీళ్లు తాగడం వల్ల శరీరానికి హాని కలిగే అవకాశం అయితే ఉంటుందని చెబుతున్నారు. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నీళ్లకు సంబంధించి ఒక పరిశోధన చేసి షాకింగ్ విషయాలను వెల్లడించగా ఆ విషయాలు వైరల్ అవుతున్నాయి. నీళ్లు తక్కువగా తాగేవాళ్లు చిన్న వయస్సులోనే మరణించే అవకాశాలు అయితే ఎక్కువగా ఉంటాయట.శరీరం డీ హైడ్రేషన్ కు గురి కావడం వల్ల కలిగే నష్టాలు అన్నీఇన్నీ కావు. ప్రతిరోజూ కనీసం 3 లీటర్ల నీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. శరీరంలోని మలినాలను బయటకు పంపించడంలో నీళ్లు ఎంతగానో తోడ్పడతాయి. 45 నుండి 66 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తులపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి తక్కువగా నీళ్లు తాగేవాళ్లు చనిపోతారని చెబుతున్నారు. తక్కువ నీళ్లు తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం లెవెల్స్ ఊహించని స్థాయిలో పెరిగే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. రక్తంలో ఎక్కువ సోడియం ఉన్నవాళ్లను హైబీపీ, కొలెస్ట్రాల్, మధుమేహం ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వేధిస్తాయి. తాగే నీళ్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నీళ్లను కాచి చల్లార్చి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు వఛే అవకాశాలు అయితే తక్కువగా ఉంటాయి. కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లను తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంటుంది. మినరల్ వాటర్ కంటే కాచి చల్లార్చిన వాటర్ ను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెప్పవచ్చు.

# ఓట్స్ ఎక్కువగా తినేవాళ్లకు షాకింగ్ న్యూస్..



మనలో చాలామంది ఓట్స్ ఎంతో ఇష్టంగా తింటారనే సంగతి తెలిసిందే. బరువు తగ్గాలని భావించే వాళ్లకు ఓట్స్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ రూపంలో ఓట్స్ తినడానికి ఎక్కువమంది ఆసక్తి చూపిస్తారు.ఓట్స్ ను షుగర్, చాక్లెట్స్ తో కలిపి తీసుకోవడం వల్ల తీవ్రస్థాయిలో నష్టపోవాల్సి ఉంటుంది. పండ్లు, కూరగాయలతో కలిసి ఓట్స్ ను తీసుకోవడం వల్ల ఎంతో లాభం చేకూరుతుంది. ఓట్స్ ను మరీ ఎక్కువగా తీసుకోవడం ద్వారా బరువు పెరిగే అవకాశం అయితే ఉంటుంది. ఇతర స్వీట్స్ తో కలిపి ఓట్స్ ను తీసుకోవడం ద్వారా శరీరంలో షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశాలు అయితే ఉంటాయి. వారానికి రెండు రోజుల కంటే ఎక్కువగా ఓట్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఓట్స్ లో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇవి ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.ఓట్స్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల అసిడిటీ, ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. గ్యాస్ సంబంధిత సమస్యలతో బాధ పడేవాళ్లు ఓట్స్ కు దూరంగా ఉంటే మంచిది. ఓట్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల చురుకుదనాన్ని కోల్పోయే అవకాశం అయితే ఉంటుంది. కొంతమందికి ఓట్స్ తినడం వల్ల అలర్జీ తరహా సమస్యలు వచ్చే అవకాశాలు అయితే ఉంటాయి. ఓట్స్ లో ఉండే పాస్పరస్ వల్ల శరీరానికి నష్టమే తప్ప లాభం ఉండదని చెప్పవచ్చు. ఓట్స్ లో ఫాస్పరస్ వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రాసెస్ చేసిన ఓట్స్ కు దూరంగా ఉంటే మంచిది. ఓట్స్ తినేవాళ్లు ఈ విషయాలను గుర్తుంచుకోవాలి.


# నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారా..!




మనలో చాలామందిని ఏదో ఒక సందర్భంలో నిద్రలేమి సమస్య వేధిస్తుంది. నిద్రలేమి సమస్య వల్ల ఇతర ఇబ్బందులు కూడా తలెత్తే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు.ప్రతిరోజూ కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోతే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నిద్రలేమి సమస్యతో బాధ పడేవాళ్లను గుండె జబ్బులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు వేధించే అవకాశం ఉంటుంది.నిద్రలేమి వల్ల టైప్2 డయాబెటిస్ సమస్య వేధించే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు. నాణ్యమైన నిద్ర అలవాటు ఉండటం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. నిద్రలేమి సమస్యతో బాధ పడేవాళ్లు కెఫీన్ లేదా కార్బోనేటేడ్ పానీయాలకు వీలైనంత దూరంగా ఉంటే మంచిది. నిద్రపోయే సమయంలో ల్యాప్ టాప్, టీవీలు, మొబైల్ లకు వీలైనంత దూరంగా ఉండాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచిది. ధ్యానం చేయడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉండటంతో పాటు నిద్ర సంబంధిత సమస్యలు దూరమవుతాయి. నిద్రపోవడానికి ముందు పుస్తకాలు చదవడం ద్వారా ప్రశాంతంగా నిద్రపోయే అవకాశాలు అయితే ఉంటాయి. నిద్రపోయే సమయంలో చుట్టూ ప్రశాంతతకు భంగం కలిగించేవి లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతగానో మంచిదని చెప్పవచ్చు. నిద్రపోవడానికి ముందు మజ్జిగ, నారింజ పండ్లు తీసుకోవడం ద్వారా త్వరగా నిద్ర పట్టే అవకాశాలు అయితే ఉంటాయి. మధ్యాహ్నా సమయంలో నిద్రకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నిద్రలేమి సమస్యను చెక్ పెట్టే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు

# వేయించిన శనగలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..!

ప్రతిరోజూ వేయించిన శనగలు తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చనే సంగతి తెలిసిందే. శాఖాహారులు వేయించిన శనగలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిది.శనగలలో పోషకాలు ఎక్కువగా ఉండటంతో పాటు వీటిని తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనలు చేకూరుతాయి. శనగలలో కొవ్వు శాతం తక్కువగా ఉండటంతో వీటి వల్ల శాకాహారులకు ఎంతో మేలు జరుగుతుంది.వేయించిన శనగలు తీసుకోవడం ద్వారా బరువు అదుపులో ఉంటుందని చెప్పవచ్చు. శరీరంలోని షుగర్ లెవెల్స్ ను అదుపులో ఉంచడంలో శనగలు ఉపయోగపడతాయి. శనగలు తీసుకోవడం ద్వారా ఎముకల ఆరోగ్యం మెరుగుపడే అవకాశాలు అయితే ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని పెంచడంలో శనగలు ఉపయోగపడతాయి. నాడీవ్యవస్థ, కాలేయం ఆరోగ్యాన్ని వేయించిన శనగలు మెరుగుపరుస్తాయి.జీర్ణశక్తిని మెరుగుపరచడంలో శనగలు ఎంతగానో సహాయపడతాయి. తక్కువ ఖర్చుతో లభించే శనగలు తినడం వల్ల ఆరోగ్యానికి మేలు చేకూరుతుంది. సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో వీటిని తీసుకుంటే ఎంతో మంచిది. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. కొంతమంది వీటిని పుట్నాల పప్పులు అని కూడా పిలుస్తారు. జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారికి శనగలు ఎంతో మంచివి. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే శనగలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ 28 శాతంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఇవి లభిస్తాయి. వేయించిన శనగలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం ఉండదు. శనగలు వారానికి ఒకసారి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పవచ్చు.



# విజువల్ వండర్‌గా హను-మాన్




క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను-మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను-మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది. ఇందులో డ్రామా, ఎమోషన్స్, వీఎఫ్ఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్ట్‌ల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మి శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు. డబ్బింగ్ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరింది.

# నాసామిరంగా..ఈసారి ఊపేస్తాం




**సంక్రాంతి సినిమాపై నాగార్జున**


'తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ. ప్రేక్షకులు గతంలో నా సంక్రాంతి సినిమాలను గొప్ప హిట్ చేశారు. ఇప్పుడు 'నా సామిరంగ' చిత్రాన్ని కూడా అదే రీతిలో ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఈ సారి పండుగకు కిష్టయ్య వస్తున్నాడు. 'నా సామిరంగ' అంటూ బాక్సాఫీసును కొట్టబోతున్నాడు' అని నాగార్జున అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'నా సామిరంగ' చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ దర్శకుడు. ఇప్పటికే ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి. అన్నింటినీ ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాను. నాన్నగారి ఆజ్ఞగా భావించి 'నా సామిరంగ' చిత్రం చేశాను. కీరవాణి అద్భుతమైన పాటలు ఇచ్చారు. మూడు నెలల్లో ఈ సినిమాను పూర్తి చేయడం ఒక రికార్డు' అని తెలిపారు. అల్లరి నరేశ్ మాట్లాడుతూ 'చిన్నతనం నుంచి నేను నాగార్జున గారికి అభిమానిని. ఈలలు వేస్తూ థియేటర్లలో ఆయన సినిమాలు చూశాను. కీరవాణి, చంద్రబోస్ గారు మా టీంకు అండగా నిలిచారు' అని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'నాగార్జున గారితో కలసి నటించడం మరచిపోలేని అనుభవం. అక్కినేని అభిమానులందరూ ఈసారి థియేటర్లలో పండుగ చేసుకోవడం ఖాయం' అన్నారు. విజయ్ బిన్నీ మాట్లాడుతూ 'చాలా తక్కువ టైంలో మంచి క్వాలిటీతో సినిమాను పూర్తి చేశాం. నా సాంగ్స్ చూసి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి ఉంటాను. యూనిట్‌లో ప్రతి ఒక్కరి సహకారంతో సినిమాను అనుకున్న విధంగా తెరకెక్కించగలిగాను' అన్నారు. కీరవాణి మాట్లాడుతూ 'కొత్త ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇవ్వడంలో నాగార్జున ముందుంటారు. 'నా సామిరంగ'తో విజయ్ దర్శకుడిగా హిట్ అందుకోవాలి' అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి నాగార్జున గారు నన్ను ఆహ్వానించడమే గొప్ప గౌర వం అని చంద్రబోస్ తెలిపారు. నాగార్జున గారి లాంటి స్టార్‌తో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆశికా రంగనాథ్ చెప్పారు.

# థియేటర్లలో గుటూరు కారం సందడి

**మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం**

ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వడుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్ట్‌లందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లాస్, మాస్, ఫ్యామిలీ లేదా యూత్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించగల, అన్ని వర్గాలలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మాములుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు. ఆయన పాత్ర తీరుని తెలుపుతూ విడుదల చేసిన గ్లింప్స్.. అలాగే టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేశాయి. ఈసారి మహేష్ బాబు సరికొత్తగా కనిపిస్తున్నారు. ఆయన చెప్పే డైలాగ్స్, ఆయన యాటిట్యూడ్, ఆయన ఎనర్జీ అన్నీ కూడా ఇటీవలి కాలంలో ఆయన చేస్తున్న చిత్రాలకు భిన్నంగా సరికొత్తగా ఉన్నాయి. దాదాపుగా మహేష్ శైలి ఆయన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ స్నేహపూర్వక శైలిని, మాస్ పాత్రలలో బాడీ లాంగ్వేజ్‌ని గుర్తు చేస్తుంది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతిబాబు, జయరామ్ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.




# కంగువ షూటింగ్ పూర్తి

సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ కథానాయిక. బాబీడియోల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అప్డేట్‌ను సూర్య అభిమానులతో పంచుకున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 'కంగువ'లో నా చివరి షాట్ పూర్తయింది. ఒక ముగింపు, మరెన్నో గొప్ప ప్రారంభాలకు పునాది వేస్తుంది. వెండితెరపై 'కంగువ'ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గొప్ప దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించిన శివకు నా ధన్యవాదాలు' అని సూర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్య స్టిల్‌ను మేకర్స్ షేర్ చేశారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# శింబు సరసన నటించాలన్నదే కోరిక: దేవయాని

తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించిన ఢిల్లీ భామ దేవియాని శర్మ కోలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు తహతహలాడుతున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ మోస్ట్ బ్యాచిలర్ శింబు సరసన నటించాలని తెగ ఆరాటపడుతున్నారు. తన జీవితాశయం కూడా శింబు సరసన నటించడమేనని అంటున్నారు. 2021లో 'రొమాంటిక్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన దేవియాని శర్మ... పలు రకాల నృత్యాల్లో శిక్షణ పూర్తి చేశారు. తన తమిళ సినీ రంగ ఎంట్రీపై ఆమె స్పందిస్తూ.. 'తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించినప్పటికీ.. తమిళంలో నటించాలన్న కోరిక బలంగా ఉంది. ముఖ్యంగా శింబు సరసన నటించాలన్నదే నా జీవితాశయం. కేవలం హీరోయిన్‌గానే కాకుండా, ప్రేక్షకులను మెప్పించే అన్ని రకాల పాత్రలు చేసే నటిగా గుర్తింపు పొందాలి. కీర్తి సురేష్, సాయిపల్లవి నాకు ఎంతో ఇష్టమైన హీరోయిన్లు. వీరే నాకు ఆదర్శం. శింబు సరసన నటించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. ఇందుకోసం ముమ్మరంగా నా వంతు కృషి చేస్తున్నా' అని దేవియాని శర్మ పేర్కొన్నారు. దేవియాని శర్మ ఇటీవల నటించిన వెబ్ సిరీస్‌లన్నీ మంచి ఆదరణను పొందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా 'సేవ్ ద టైగర్స్', 'సైతాన్' వెబ్ సిరీస్‌లలో దేవియాని శర్మ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. బోల్డ్ సీన్స్‌ని కూడా ఆమె ధైర్యంగా చేయడంతో.. ప్రస్తుతం ఆమెకు ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆమెకు కోలీవుడ్ నుండి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఆమె కోలీవుడ్‌లోనూ బిజీ నటిగా మారతాననే ధీమాని వ్యక్తం చేస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**